ప్రజాశక్తి

Vol. 7, no. 11

(Sept. 12, 1945)

బెజవాడ, 1945

Record no. 683

Prajāśakti

Vol. 7, no. 11

(Sept. 12, 1945)

Bejavāḍa, 1945

Record no. 683

Regd. No M. 4486

0-2-0

ప్రజాశక్తి

సంపుటి 7 బుధవారం 12—9—45 సంచిక 11

వయోజనులందరికి వోటింగు హక్కు ఉండాలి

ఈరోజున అందరి దృష్టీ ఎన్నికలమీద ఉంది. కాంగ్రెసు, ముస్లింలీగు, కమ్యూనిస్టుపార్టీ, రాయిస్టుపార్టీ, విమ్నజాతుల ఫెడరేషన్ - అన్నిపక్షాలవారూ ఎన్నికలకు సన్నద్ధులౌతున్నారు.

ఉపన్యాసాలు ప్రారంభమయాయి. నిధులు వసూలౌతున్నాయి. అభ్యర్థుల విషయంలో ఆలోచనలు జరుగుతున్నాయి.

వివిధ రాజకీయపార్టీల మధ్య సామరస్యం కుదరదని స్పష్టమైనప్పుడు, ఎన్నికలద్వారా అన్ని పార్టీలవారు తమకు ప్రజల్లో ఎంతెంత బలం ఉన్నదో పరీక్షించుకోవడం సహజము. కాని, ఈ ఎన్నికలు ఏపరిస్థితుల్లో జరుగుతున్నాయి? యుక్తవయస్సువచ్చిన మొత్తం వయోజనులలో నాల్గవ వంతుకు మాత్రమే రాష్ట్ర అసెంబ్లీలకు వోటుచేసే అర్హత ఉంది. కేంద్రశాసనసభకు యింకా తక్కువ.

అక్షరాజ్యాలు ఓడింపబడి ప్రజాస్వామ్యశక్తులకు జయం చేకూరిన తరవాత అన్ని దేశాల్లోను ప్రజా ప్రభుత్వాలు ఏర్పడుతూన్నపుడు కూడా, వయోజన వోటింగు పద్ధతిని ప్రవేశపెట్టకపోవడం ఘోరమైన అన్యాయం. భారతదేశ భవిష్యత్తును నిర్ణయించబోయే ఈ ఎన్నికలలో, అత్యధిక సంఖ్యాకులుగా వున్న వయోజన స్త్రీ పురుషుల్ని వెలివేయడం ఏప్రజాస్వామ్యవాదీ సహించదు. రాష్ట్రపతి ఆజాద్ పలికినట్లు:

ఆజాద్ ప్రకటన

"ప్రస్తుతమున్న వోటర్ల జాబితాలనుబట్టి ఎన్నికలు జరిపితే, యుక్తవయస్కులైన భారతీయులలో అత్యధిక సంఖ్యాకులకు వోటింగుహక్కు లభించదు. ఎన్నికలలో వారిఅభిప్రాయం ప్రతిబింబించదు. గనుక అవి నిష్ప్రయోజన మవుతాయి. ప్రజాపరిషత్తు నిర్మాణానికి కూడా ఈ యెన్నికలు ప్రాతిపదికగా ఉంటాయి. దేశభవిష్యత్తును నిర్ణయించే ప్రధాన విషయాలెన్నో ఈ ఎన్నికలపై ఆధారపడి ఉంటాయి. యుక్తవయస్కులందరికీ వోటింగుహక్కు లభించాలని కాంగ్రెసు పాతిక సంవత్సరాలుగా వాదిస్తోంది. కనుక, కోట్లాది ప్రజలకు వోటింగు హక్కు పోతూంటే, కాంగ్రెసు చూస్తూ మిన్నకుండజాలదు."

బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో వేవెల్ కొనసాగిస్తూన్న సంప్రదింపుల ఫలితంగా, క్రిప్సుప్రణాళిక అమలుజరిగితే ప్రజాపరిషత్తుసభనిర్మాణానికిరాష్ట్ర శాసనసభలే ప్రాతిపదికగా ఉంటాయి. అంటే, ప్రతిరాష్ట్ర అసెంబ్లీకి ఎన్నుకోబడు సభ్యులంతా కలిసి ఒక నియోజకవర్గంగా యేర్పడుతారు. వారు ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ పద్ధతి ప్రకారం ప్రజాపరిషత్తు సభకు కొందరిని ఎన్నుకొని పంపుతారు. భావి భారత రాజ్యాంగాన్ని నిర్ణయించవలసినది యీ ప్రజాపరిషత్తుసభ. అలాంటి సందర్భంలో, యుక్తవయస్కు లందరికి వోటింగుహక్కు ఉండకపోతే, ఆ రాజ్యాంగం నిజమైన ప్రజాస్వామ్య రాజ్యాంగం కాజాలదు. ముఖ్యంగా రైతులకూ, వ్యవసాయ కూలీలకూ, పట్టణ కార్మికులకూ, వోటింగుహక్కు లేకపోతే, వారి హక్కుల్ని భావి భారత రాజ్యాంగం సంతృప్తికరంగా కాపాడలేకపోవచ్చు. కొత్త ఇరిగేషన్ స్కీములు, కొత్త పరిశ్రమల నిర్మాణం, కొత్త విద్యావిధానం - మొదలైన అంశాల్లో సిసలైన ప్రజాభిప్రాయం ప్రకటింపబడకపోవచ్చు.

కాబట్టి, అన్నిపార్టీలవారు వయోజనులందరికీ వోటింగు హక్కు ఉండాలని బ్రిటిష్ ప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకురావలసిన అవసరం ఉంది.

ఇంగ్లండులోకూడా, లేబర్‌పార్టీ సభ్యులు - యితరులు ఈ విషయమై ఆందోళన ప్రారంభించారు. 66 గురు పార్లమెంటు సభ్యులు, భారత జాతీయ వాంఛపట్ల సానుభూతిగల యితర ప్రముఖులు సంతకాలుచేసిన ఒక ప్రకటనను రెజినాల్డ్ సోరెన్సన్‌గారు ప్రచురించారు. ఆ ప్రకటనలో వీరు రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయమనీ, పౌర సత్వ హక్కులను పునర్నిర్మించమనీ, స్వేచ్ఛావాతావరణంలో ఎన్నికలు జరపమనీ, ప్రజాసామాన్యంలో యింకా యెక్కువమందికి వోటింగుహక్కు లభించేలా చూడమనీ—తమ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఇంకా వారిలా ప్రకటించారు:

"బ్రిటిష్ ఎన్నికలలో లేబర్‌పార్టీ ఇండియాపట్ల ప్రకటించిన వైఖరిని అత్యధిక సంఖ్యాకులైన బ్రిటిష్ ప్రజలు ఆమోదించారు. వారి అండతోనే లేబర్‌పార్టీకి అఖండ విజయం కలిగింది. దాన్ని ఆధారంగా తీసుకొని, యిప్పుడధికారంలోఉన్న లేబరు ప్రభుత్వం తన ఇండియా పాలసీని అమల్లో పెట్టవలసిన రోజు వచ్చింది. బ్రిటిష్ ప్రజలిందుకు యెదురుచూస్తున్నారు. అంతేగాక, పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించిన మిత్రరాజ్య ప్రణాళికలో పారతంత్ర్య ప్రజల స్వాతంత్ర్యసూత్రం కూడా ఒక భాగం."

వివిధ రాష్ట్రాలలో గవర్నర్ల పరిపాలనను అంతమొనర్చి, ప్రజా ప్రతినిధుల చేతుల్లో అధికారం ఉంచమని కూడా యీ 66 గురు ప్రముఖులు సూచించారు.

కాని, మధ్య పరగణాలలోను - సింధులోను, బీహార్ రాష్ట్రంలోను - గవర్నర్లు ఎన్నికల సాకుతో రాష్ట్రశాసన సభలను రద్దు చేశారు. ఇది తంతవ్యం కాదు. అన్ని రాష్ట్రాలలోను ఎన్నికలు పూర్తి అయేవరకు — అనగా మరో సంవత్సరం వరకు - ఎడ్వైజర్ల చేతుల్లోనే పరిపాలనా యంత్రాన్ని పెట్టడం నిరంకుశ పద్ధతి. అయితే, కేవలం మెజారిటీ పార్టీయే మంత్రివర్గంలో ఉంటే, ఎన్నికల యేర్పాట్ల విషయంలో మైనారిటీ పార్టీలకు అనుమానాలుండడం సహజం గనుక (ఇప్పటి పరిస్థితుల్లో) ప్రతి రాష్ట్రంలోను వివిధపార్టీల ప్రతినిధులతో ఎన్నికలబోర్డులు యేర్పడాలి. ఇందుకుముఖ్యంగా కాంగ్రెస్ ముస్లింలీగులు ఒక ఒడంబడికకురావాలి. రెండు పార్టీలుకలిసి వయోజన వోటింగు పద్ధతికై ఆందోళన సల్పాలి. అప్పుడే నిజమైన ప్రజాభిప్రాయం వ్యక్తంకావడాని కవకాశం కలుగుతుంది.

సిమ్లా గుణపాఠం

సిమ్లా సమావేశంవల్ల బోధపడిన విషయాల్లో ఒకటి యేమంటే: భారతదేశ సమస్య త్వరలో పరిష్కరింపబడాలని ప్రజాసామాన్యం ఆశతో ఎదురుచూచింది. స్వాతంత్ర్య సంపాదనకు మార్గం సులభమవుతూన్నట్లు అంతాభావించారు. కాని విభేదా లేర్పడ్డాయి. ఈ విభేదాలు నాయకులమధ్య ఏర్పడిన విభేదాలేగాని, ప్రజాసామాన్యం మధ్య కావు. ప్రధాన రాజకీయ పార్టీలమధ్య సామరస్యం ఏర్పడాలని ప్రజలు ఇప్పటికీ వాంఛిస్తున్నారు. అందువల్ల భారత ప్రతిష్టంభనను పరిష్కరించుకోడానికి జనబాహుళ్యానికి అవకాశమిస్తే, పరిస్థితులు కొంత బాగుపడతాయి. అయితే ఇప్పుడున్న వోటర్ల జాబితాలు సిసలైన ప్రజాభిప్రాయాన్ని వ్యక్తపరచవు. వయోజన వోటింగుపద్ధతివస్తేనే ప్రజావాంఛలు వ్యక్తమవుతాయి.

ఈ విషయమై కాంగ్రెసుతోబాటు ముస్లింలీగు, విమ్నజాతుల ఫెడరేషన్ తదితర పక్షాలు ప్రభుత్వంమీద ఒత్తిడి తేవలసి యుంటుంది. ఇటు భారతదేశంలోను, అటు బ్రిటన్‌లోను, ఈ ఆందోళన తీవ్రమైననాడు, బ్రిటిష్ ప్రజాసామాన్యం యొక్క అండతో అధికారానికి వచ్చిన లేబర్ ప్రభుత్వం లొంగి రాక తప్పదు.

కంభంపాటి సత్యనారాయణ

బళ్లారి జైల్లో నిరశనవ్రతం

బళ్లారి ఆలిపురం జైల్లో నిర్బంధింపబడియున్న 400 మంది రాజకీయఖైదీల అవస్థలను గురించి క్రిందటినెల 28 వ తేదీని సర్దార్ వల్లభాయి పటేల్ ఒకపత్రికా ప్రకటన చేశారు. వారిని జైలు అధికారులు "అమానుషంగా" చూస్తున్నారనీ, వెంటనే మద్రాసు ప్రభుత్వం తగుచర్య తీసుకోవలెననీ, హెచ్చరించారు. ఈ ప్రకటనను చూచి, జైలరు ఉగ్రుడయాడట. ఖైదీలతో ఒకనాడు, తాను "అమానుషంగా" ప్రవర్తించలేదనీ, పటేలు మాటను ధృవపరచడానికి తప్పక యికముందు అమానుషంగా చూస్తాననీ, బెదరించినట్లు తెలుస్తోంది. ఈనెల 3 వ తేదీని ముగ్గురు రాజకీయ ఖైదీలమీద ఒక జైలువార్డరు చేసిన రిపోర్టును ఆధారంగా తీసుకొని, వారిని 'రాస్కెల్స్' అని దూషించడమే గాకుండా, రాజకీయ ఖైదీలను తన కాలిజోళ్ళతో రాసివేస్తానని బెదరించాడట. మరునాడు, అనగా 4వ తేదీ ఉదయం, గంజి తెచ్చుకోడానికి కొందరు కిచెన్‌కి వెళ్తూంటే, వారిని జైలరు అవమానకరంగా దూషించినందుకు మిగతావారు గంజి తీసుకోవడం మానివేశారనీ, నలుగురు నిరశనవ్రతం ప్రారంభించారనీ తెలుస్తోంది. ప్రభుత్వం తగుచర్య తీసుకొనకపోతే, యితరులు కూడా నిరశనవ్రతంలో చేరనున్నారట.

ప్రభుత్వం వెంటనే యదార్థపరిస్థితిని తెలియజేస్తూ ఒక ప్రకటన చేయవలసియుంది. యీ నిరశనవ్రతాన్ని ఆపుజేయుటకు తక్షణమే తగుచర్య గైకొనవలసిందని హెచ్చరిస్తున్నాము.

కమ్యూనిస్టులపై రౌడీజం

మొన్న సెప్టెంబరు 2 వ తేదీ ఆదివారం నాడు బొంబాయి అంతటా అవమానకరమైన ఘటనలు జరిగాయి. రౌడీలు లాఠీలతోను, బాకులతోను కమ్యూనిస్టు యువకుల మీద, కార్మికులమీద పడి కొట్టారు. మామూలుగా "పీపుల్స్‌వార్" పత్రికలు అమ్ముతూ వీధులలో పడివెళ్తూంటే, వారిపై దౌర్జన్య చర్యలు జరిపారు.

గిర్గాంలో 8 గురు కమ్యూనిస్టుల్ని 60 మంది రౌడీలు ఒకచిన్నసందులో ఎదుర్కొని లాఠీలతోను, కొరడాలతోను, రాళ్ళతోను, కొట్టారు. వారికి నాయకత్వం వహించినవాడు ఒక త్రాగుబోతు రౌడీ. పైఅరుగురినీ యిలా హింసిస్తోంటే, వారిని కాపాడ్డం కోసం వెళ్ళిన ఇక్బాల్‌సింగుని కూడా (పార్టీ సెంట్రల్‌కమిటీ సభ్యుడు) కొట్టారు.

గిర్గాంకి 2 మైళ్ళ దూరంలోఉన్న బైకుల్లాలో "పీపుల్స్‌వార్" పత్రికలు అమ్ముతూ కమ్యూనిస్టు యువతులు వెళుతూంటే, అంతకుముందే అక్కడ చేరిన తుంటర్లు బూతుకూతలు ప్రారంభించారు. ఒకరు మాలతి వగార్కర్ అనే అమెచేతుల్లోనుంచి పత్రికలు లాక్కొన ప్రయత్నించి, విఫలురయారు. అమెమతనదాకుతో పొడవజూచారు. వెంటనే యితరులక్కడికి వచ్చి వాన్ని ఎదుర్కొన్నారు. వీళకి, ఎస్. కె. పాటిల్ (బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యదర్శి) యొక్క అనుచర బృందంలో ఒకరైన బోర్కర్‌కి దగ్గర సంబంధం ఉన్నదని రూఢిగా తెలుస్తోంది.

మదన్‌పురాలోకూడా యిలాగే 60 మంది గూండాలు కలసి ఒకచిన్నకార్మిక సమూహం మీద పడి కొట్టారు. తోళ్ళ కార్మికుల సంఘానికి కార్యదర్శి 'బాబు' అనే అతను క్రిందపడిపోయాక కూడా అతన్ని కొట్టడం మానలేదు. మోహన్ అనే మరొక కార్మికుణ్ణి రైల్వేస్టేషన్ లోపలికి తరిమి, నెత్తురు కక్కుకునేటట్లు కడుపుమీదకొట్టారు.

దాదర్‌లో కార్మిక యువకులు కొందరు ఒకదళంగా "పీపుల్స్‌వార్" పత్రికలమ్ముతూ వెళ్తూంటే, 60 మంది రౌడీలు, కొంతమంది రాష్ట్రీయస్వయంసేవక సంఘసభ్యులు కలసి మీదపడ్డారు. అందరినీ లాఠీలతో బాదారు. శంకర్, గాంధి-అనే వారిద్దరికి రక్తం విపరీతంగా వచ్చింది.

పత్రికల వింతవ్యాఖ్యానాలు

మరునాడు, జాతీయపత్రికలు యీ రౌడీతనాన్ని ఖండించకపోవడమే కాకుండా, యదార్థం తెలుసుకోవాలను కోరికేకనపరచలేదు. కమ్యూనిస్టుల పట్ల ప్రజలకుండే ఆగ్రహంకొద్దీ, అప్పటికప్పుడు అప్రయత్నంగా జరిగిన చర్యలంటూ - జాతీయ పత్రికలూ, ఎస్. కె. పాటిలూ వ్యాఖ్యానాలు చేశారు.

లాఠీ దెబ్బల యెదుట, తుపాకిగుండ్ల యెదుట, ధైర్యంగా నిలబడిన మన ప్రజలు అకస్మాత్తుగా, నిరాయుధులైన యువకుల మీద దౌర్జన్యంచేశారంటే, యెలా నమ్మడమో అర్థంకావడంలేదు. యువకులు రోడ్డుమీద నడిచి వెళ్తూంటే బూతుకూతలు కూసి, బాకుతో పొడవ ప్రయత్నించినవారు ప్రజలా? ఆదివారం జరిగిన ఘటనలలో పాల్గొన్నవారు బొంబాయి ప్రజలని చిత్రించడం అంటే, మన ప్రజల దేశభక్తిని కించపరచడ మన్నమాట. రౌడీలకు దేశభక్తి బురఖాను తగిలించడ మన్నమాట.

కమ్యూనిస్టుపార్టీ సభ్యుల్ని, కార్మికుల్ని, హడంగొట్టడానికి ముందుమంచీ జరిగిన ఒక ప్లాను, యిదంతా. ఉద్రిక్తులైన ప్రజలే అకస్మాత్తుగా వారిపై పడ్డారనువాదన నిజమైతే, రౌడీలకు బలంగాఉన్న ప్రాంతాల్లోనే యివెందుకు జరగాలి. ఇతర ప్రాంతాల్లో ఎందుకు జరగలేదు? ప్రజలేగదా అన్నిచోట్ల నివసించేది! ఇంతేకాదు. బొంబాయిరాష్ట్ర కాంగ్రెసు కమిటీలో సభ్యులుగా ఉన్న నలుగురు కమ్యూనిస్టుల్ని తొలగించినరోజుకూడా ఆదివారమే. ఈ నిర్ణయానికి బలం చేకూర్చుకునే నిమిత్తం, ప్రజల్లో కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ద్వేషం కలుగజేయడానికి, వరిగ్గా ఆదేరోజున జరుపబడ్డాయి, ఈ దౌర్జన్య చర్యలు.

ఫాసిస్టు హంతకుల పద్ధతి

కమ్యూనిస్టుపార్టీ ప్రచారాన్ని అరికట్టడానికి యిలా రౌడీ చర్యలకు దిగడమంటే, రాజకీయ సిద్ధాంతాల్ని, ప్రజాస్వామ్య సూత్రాలను కాలదన్నడమన్నమాట. ఫాసిస్టుహంతకుల స్థితికి దిగజారిపోవడమన్నమాట. ఇతర దేశాల్లో ఫాసిస్టులు సరిగా యీ విధానాన్ని అవలంబించారు. కొంతవరకు సఫలీకృతులయారు. కాని, ఆయాదేశాల్లో ప్రజలు విపరీతంగా నష్టపడ్డారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యహక్కులు మట్టిపాలయాయి.

మనదేశంలో యిలాంటి పాడు చర్యలకు కాంగ్రెసునాయకులు కొందరు ప్రోద్బలమీయడం తీవ్రంగా నిరసించవలసినవిషయం. ఒక ప్రధాన జాతీయసంస్థ పేరిట యిలా హంతకముఠాలు రాజకీయ జీవితంలో కలుగజేసుకొంటూంటే, దేశమంతటా రక్తపాతం, రౌడీజం తాండవమాడుతాయి. ప్రజల స్వాతంత్ర్య వాంఛకు చిహ్నమైన కాంగ్రెసు చిన్నాభిన్న మవుతుంది. కాంగ్రెసు ఒక ఉత్తమ ప్రజాస్వామ్య సంస్థగనుక, ఇలాంటి పద్ధతుల్ని అసహ్యించుకొంది. వాటికి వ్యతిరేకంగా పోరాడింది. ఇందువల్లనే కాంగ్రెస్ యింత పెద్ద సంస్థగా వృద్ధిచెందింది: అంతేగాని రౌడీజాన్ని ప్రోత్సహించడం ద్వారా కాదు. రౌడీచర్యలకు ఎవరైనా ప్రోత్సహమిస్తే వారు తమ దివాళాకోరుతనాన్ని బయటపెట్టుకున్న వారౌతారు. ప్రజాస్వామ్య సూత్రాల్లో విశ్వాసం కోల్పోయిన వారౌతారు. ఒప్పించడం ద్వారా ఇతరుల్ని తమవైపుకి త్రిప్పుకోలేక యిలా దౌర్జన్యచర్యలు చేస్తున్నట్లు స్పష్టమవుతుంది.

బొంబాయిలో జరిగిన యీ నీచకృత్యాలు ఎందుకు, ఎవరి ప్రోత్సాహంతో, జరిగాయో నిష్కల్మష హృదయులంతా ఆలోచించవలసిందని కోరుతున్నాం. పత్రికలలోను, ఉపన్యాసాలద్వారాను కమ్యూనిస్టుల్ని గురించి జరిగే దుష్ప్రచారానికి బొంబాయి ఘటనలు చివరి దశ. యదార్థ విషయాంతో ప్రసక్తి లేకుండా, సభ్యతా సాంప్రదాయాల్ని మరచిపోయి, ప్రజాస్వామ్య హక్కుల్ని మంటగలిపే నిందాప్రచారానికి - కమ్యూనిస్టు యువతులపై ఎస్. కె. పాటిల్ వంటివారు చేస్తూ వచ్చిన బూతు ప్రచారానికి - యిది చిట్టచివర దశ.

విషప్రచారానికి ఆఖరుఘట్టం

కాబట్టి ఈహింసాకాండ నీచాతి నీచమైన విషప్రచారానికి ఆఖరు ఘట్టం. ఫాసిస్టు పద్ధతుల కిదొక ఉదాహరణ. ఈ విధానాన్ని మన జాతీయసంస్థ ఆగీకరిస్తే, దేశం సర్వనాశనమవుతుంది. ఎన్నికలు కూడా కొద్దిరోజుల్లో రాబోతున్నాయి. అప్పుడు కూడా యీ నిందలు, యీ హింసా కాండ ఇలాగే ఉంటే, పరిస్థితులెలా పరిణమిస్తాయో వేరే చెప్పనక్కర్లేదు. ఇప్పటికే అనేక కక్షలతో విండియున్న దేశం కాంగ్రెసు - కమ్యూనిస్టుల మధ్య, కాంగ్రెసు - కార్మికవర్గంమధ్య జరిగేఘర్షణలతో ఛిన్నాభిన్నంకాక మానదు. ఇది యెవరికి లాభం? మన శత్రువులకే!

కాంగ్రెసు పేరుతో యిలా జరుగుతూన్న రౌడీచర్యలను కాంగ్రెసువాదులు ఖండిస్తారని ఆశిస్తున్నాం. ఫాసిస్టు పద్ధతు లవలంబించే వారిని కఠినంగా నిరసించడ మవసరం. ప్రతి రాజకీయపార్టీకి వాక్స్వాతంత్ర్యం ఉండాలి. తన పాలసీని స్వేచ్ఛగా ప్రచారం చేసుకొనే హక్కు ఉండాలి. ఈ సామాన్య పౌరసత్వ హక్కును హరించడానికెవరికీ అధికారంలేదు. పౌరసత్వహక్కులకై ఇంతవరకు మన జాతీయోద్యమం పోరాడుతూ వచ్చింది. వాటిని గూండాలచే నాశనం చేయనివ్వరాదు.

కాంగ్రెసు సంస్థమీద గల నిషేధాజ్ఞ తొలగించబడిన వెంటనే, మొట్టమొదట యిలాంటి దాడికి కమ్యూనిస్టులే గురికావడం విచారించవలసిన విషయం. ఏ కమ్యూనిస్టులు గత 3 సంవత్సరాల నుంచీ కాంగ్రెసుపై నిషేధాన్ని తొలగించాలని ఆందోళనచేశారో, ఏ కమ్యూనిస్టులు కాంగ్రెసు యొక్క ఫాసిస్టు ప్రతికూల స్వభావాన్ని ప్రచారం చేశారో, ఆ కమ్యూనిస్టుల మీదే కర్రలు. కత్తులు ప్రయోగించబడ్డం ఆశ్చర్యం. కాంగ్రెసు నాయకుల రాజకీయపాలసీని మేము విమర్శించిన మాట నిజమే. (ఆగస్టు తీర్మానంలో ఆఖరు భాగం) కాని, కాంగ్రెసు జపాను అనుకూల సంస్థగా చిత్రించిన సామ్రాజ్యవాదులప్రచారాన్ని మేము తూర్పారబట్టాం.

ఎస్. కె. పాటిల్ వంటివారు కాంగ్రెస్‌ను నియంతృత్వ సంస్థగా మార్చడానికి ప్రయత్నిస్తున్నారు. వారికి సాధనాలు కమ్యూనిస్టు వ్యతిరేకత, ఇతరుల అభిప్రాయాల్ని అణచ ప్రయత్నించడం. కమ్యూనిస్టుపార్టీ మొదటి నుంచీ వాక్స్వాతంత్ర్యాలకై పోరాడుతూ వచ్చింది. దాని ముఖ్యసూత్రాలలో ఇది ఒకటి. కమ్యూనిస్టుపార్టీకి ప్రజల్లో గాఢమైన విశ్వాసం ఉండటవల్లనే, పరిస్థితులెంత క్లిష్ట రూపం దాల్చినా అది బలపడగలిగింది. రౌడీ పద్ధతులతో దాన్ని అణచడం ఎవరికీ శక్యం కాదు. ఇందులో సందేహమేమీలేదు.

ఐతే, మన జాతీయోద్యమ సాంప్రదాయాలు, ప్రజాస్వామ్య సిద్ధాంతాలు మట్టిపాలౌతూన్నప్పుడు నిజమైన ప్రతికాంగ్రెసువాది యిట్టి పాడుపద్ధతుల్ని ఎలుగెత్తి ఖండించడం ధర్మం. వారలా చేస్తారని ఆశిస్తున్నాం.

— "పీపుల్స్‌వార్" సంపాదకీయం

"వాదనకు బదులు రక్తపాతం"

★

సుప్రసిద్ధ కాంగ్రెసు పత్రిక అయిన "బొంబాయి క్రానికల్" (వారపత్రిక) సెప్టెంబరు 9 వ తేదీ సంచికలో "క్రానికల్లర్" యిలా రాస్తున్నారు: ఈ రచయిత అసలుపేరు కె. ఏ. అబ్బాస్.

"ఈ పేజీలో, భారత కమ్యూనిస్టుపార్టీ యొక్క పాలసీని గురించి నిర్మొగమాటంగా విమర్శించుతూ వ్యాఖ్యలు ప్రచురింపబడ్డాయి. కాని, అంతమాత్రంచేత, కమ్యూనిస్టులు ఇతరులతోబాటు స్వాతంత్ర్యారాధకులు కారని మేమెన్నడూ చెప్పలేదు. వారి దేశభక్తిని, స్వాతంత్ర్యతృష్ణను, మేము గుర్తిస్తున్నాము. కమ్యూనిస్టు వ్యతిరేకులు కొందరు కమ్యూనిస్టుల్ని మానవమాత్రులుగా కూడ అంగీకరించడానికి యిష్టం లేనట్లు కనపడుతోంది.

బొంబాయిలో ఈమధ్య కమ్యూనిస్టుల మీద పశుబలం ప్రయోగించ బడింది. మేమూ, మామిత్రులం కొన్ని ఘటనలను స్వయంగా చూచాం. ఈదౌర్జన్య చర్యలు భారత రాజకీయాలకు - కాదు, మన మానవత్వానికే - పెద్ద కళంకం తీసుకొచ్చాయి. ఇలాంటి దౌర్జన్య చర్యలద్వారా, రక్తపాతం ద్వారా, రాజకీయ విభేదాలను పరిష్కరించ పూనుకోవడం వృథాకాక మానదు. ఈపద్ధతి వల్ల ఏసమస్యా పరిష్కరింప బడదు. నిరంకుశ ప్రభువులు, నియంతలు, సామ్రాజ్యవాదులు, రౌడీలు - రక్తపాతంద్వారా తమ ఆశయాల్ని ఈడేర్చుకో ప్రయత్నించారు. కాని, పరాభవం పొందారు; పొందుతున్నారు. ఇంతవరకు హింసాకాండవల్ల రాజకీయ వివాదాలలో ఎవరికీ జయం కలుగలేదు. దౌర్జన్యావలంబకుల అభిప్రాయాలకు ఎట్టి గౌరవం ఉండదు. వారిలోగల మానవత్వం మంటగలిసిందని స్పష్టమవుతుంది.

పరమనీచులు చేయవలసిన పనులు ఇవి. అన్నదమ్ముల మధ్య పెద్ద అంతర్యుద్ధం బయల్దేరే సూచనలు వీట్లో కనిపిస్తున్నాయి. చైనా, స్పెయిన్, గ్రీసు దేశాల్లో మాదిరి మన దేశంలో కూడా హింసా కాండతో కూడిన అంతర్యుద్ధం రావలసిందేనా?

ఇవన్నీ చూచి సామ్రాజ్యవాదులు ఎంత కులుకుతున్నారో ఒక్కసారి ఊహించుదాం: "పోషలిస్టులు - కమ్యూనిస్టులు - కాంగ్రెసువాదులు ఒకరినొకరు పొడుచుకుని చస్తూంటే ఎంత బాగుంటుంది! బ్రిటిష్ సామ్రాజ్యం మీద సూర్యుడు నిరంతరం ప్రకాశిస్తూ ఉంటాడు. ఎప్పుడూ అస్తమించడు!" అని వారు సంతోషిస్తుంటారు.

వచ్చేవారం ఈ విషయమై మరికొంత రాయదలచుకొన్నాము. కాని, యీ లోగా మనందరం ప్రశాంతంగా కొంత ఆలోచిద్దాం-రక్తాన్ని ప్రవహింపజేయకుండా.

చిన్నకథ

బానిస బ్రతుకు

నిర్జీవ ప్రకృతిపై నిరంకుశ పశ్చిమపవనం పరవళ్లు త్రొక్కే దినాలవి. రేకుల్తో కప్పబడిన అపొగాకుకంపెనీ పాకలు తెగలుకక్కుతో, మధ్య మధ్య టిన్క్....చిట్‌మని విట్టూడ్చుతున్నాయి. 'వల్లదొర' పెదబొబ్బల్తో కంపెనీలోని 'క్షుద్రజీవులు' అల్లల్లాడుతున్నారు.

మేనేజరు బంగళాచుట్టూ వున్న ఇంగ్లీషు క్రోటన్లూ, తీగె గులాబీలూ కాంతిహీనమై, కిటికీకి వ్రేలాడగట్టబడిన 'వట్టివేళ్ళ తెరల' నుంచి వచ్చే సుగంధాన్ని ఆఘ్రాణించుతున్నాయి. అంచె లంచెలుగా వచ్చే బయ్యార్ (కొనుగోలుదారు) సిగరెట్టుపొగ వాటికి జీవాన్నిస్తూ వుంది.

గంజినీళ్ల తాగటానికి బయటకు వదిలారు. జీర్ణించిన పమిటచెంగుల్ని నెత్తిమీదికిలాక్కొంటూ, దించుకుపోయిన కళ్ళతో, ఆకుల్ని పోగొట్టుకొన్న చెట్ల ఆకారాల్తో, గుంపులుగా బయటక్కొస్తున్నారు కూలీలు. వడగాడ్పుకి యెండిపోయిన మూటలకేసి యిగుర్చుకు పోయిన జిహ్వలు తహతహ లాడాయి.

మూటవిప్పి సంబారు కారం కలుపుతోంది లక్ష్మి. లోపల్నుంచి 'బయ్యార్' పొలికేకలు రేకుల్నిదూసుకొస్తున్నాయి. గంట కొట్టేదాక క్షణం గూడా లోపల వుండటానికి వీల్లేదు. నిప్పులు చెరిగే వడగాడ్పులో, నీడలేని చెట్లక్రింద ఆ రెండు గంటలసేపూ మలమలమాడవలసిందే వల్లులలాగ. లక్ష్మిముద్ద యెత్తీమెత్తందే తడవుగా దూరాన్నుంచి వచ్చిన సుడిగాలి చింతాకులూ, పన్నయిసకా, గుర్రపులద్దె చితపలూ 'బువ్వ'లో కుమ్మరించింది. పౌడుగట్టిన ముఖంమీద కారే చెమటను చేత్తో తుడుచుకొంటూ, యిన్ని నీళ్ళయినా తాగటానికి నీటిచెలమవద్దకు పోయింది. ప్రక్కనే వున్న అయ్యరు హోటలుసారంతో మురిగిన గుంటనించి గబ్బుకంపు వడగాలిని చీల్చుకొని లక్ష్మిపై తిరగబడింది. పనిలో ప్రవేశించి కొద్దికాలమే అవటంచేత, లక్ష్మికి యీవిధమైన కంపు దుర్భరంగా వుంది. 'ఛీ ముండాకంపూ' అని అన్నం విప్పి ఆ మురుగు గుంటలోనే పారేసి, కాసినీళ్లు తాగి గట్టెక్కుతోంది. చెట్లకొమ్మల చాటున పొదిగి, వకవకలాడుతోన్న కాకులు అన్నంకుతుల్లో ఆలాపిస్తూ మెతుకులమీద వ్రాలాయి.

"ఖాలేయ్! లచ్చీ!" - తుప్పతలను దువ్వి కొప్పులో బంతిపూలుతురిమి, యెర్రటిపీరుల్లిగడ్డల్లా వున్న కళ్ళతోనూ, కదుప్పుగట్టిన కండరాలతోనూవున్న అపరతాటకి మేస్త్రీ కేక వెనకనించి వినపడింది.

గట్టు యెక్కుతోన్న లక్ష్మి నిశ్చేష్టితయైంది. ఆ బూరెల్లాంటి జారిపోయిన బుగ్గలూ, నలుపుగట్టిన కనుగుంటలూ, లావుపెదవులూవున్న మేస్త్రీ నిచూస్తే లక్ష్మికియెందుకో తాచుపామును చూసినంత భయంవేసింది.

ఎప్పుడూ చుపచుపలాడే మేస్త్రీ ముఖం యివ్వాళ నవ్వు తూండటం చూసి, లక్ష్మి ఉపశమనంతో దీర్ఘనిశ్వాసం విడిచి, లలాటంమీదినుంచి కనుబొమలమీదికి కారే చెమటబిందువుల్ని తుడుచుకొంది.

"యేంది... పెద్దీ!?" పిరికిగానే అడిగింది లక్ష్మి. తన కార్యభారంతోపాటు, భారగమనం తోడై, "ఛీసూ" అని గాలివీల్చుతో, "క్లక్కు" అని అలవాటుచేసుకొంటోన్న యింగ్లీషుముక్కతో లక్ష్మి భుజం తట్టింది. "క్లక్కు" అనే మాట "కక్కు"లా వినబడింది లక్ష్మికి.

"కక్కటమేమిటి పెద్దీ!?" అమాయికంగా, ఆశ్చర్యపడుతో, అడిగింది లక్ష్మి.

"క్లక్కూ!........" పొంగివస్తోన్న సంతోషంతోనూ, వున్న ఆయాసంతోనూ, నములుతోన్న కిల్లీతుంపరలు లక్ష్మి రవికమీద పడేట్లు అనింది మేస్త్రీ.

"వోహో! మన హెడ్డుగుమాస్తాగారా!?" లక్ష్మిమనస్సు కుదుటపడింది.

"ఊఁ ఊఁ!"

"అయితే....?"

"నీపంట పండింది!"

"యేంటి....పెద్దీ!?"

"క్లక్కుగారు నిన్ను మెచ్చుకొన్నారు!?"

"ఊఁ!"

"అందర్లోకి నువ్వు పాల పసందుగా పనిచేత్తావంట!"

లక్ష్మి పొంగిపోయింది. సహజంగానే తనచేతులు గ్రేడింగులో చాలా చురుకుగా పనిచేస్తాయి!

"యిందు! ఈ దబ్బియ్యమన్నాడు"- రెండు రూపాయల కాగితం బొండిమన్న పంచిలోంచి తీసింది మేస్త్రీ. యవ్వనం తొణికిసలాడే లక్ష్మిని చూసి గుమాస్తాకనుపాపపై పైత్యపొరలు కమ్మాయి. "యేందిపెద్దీ బట్వాడా కూలి అప్పుడే యియ్యరుగా!?"

"ముందుతీసుకో యొనే!"

"అఁ...." పెద్దికళ్ళలోకి ఖాళీగా చూసింది లక్ష్మి.

"యేందోలె పిల్లా! యింకోరెండు తీసుకో! ఊఁ!"

"యెందుకు....పె...."

"యెందుకేం దోలెయ్! అందుకే...."

"చెప్పవు పెద్దీ?" యెదరగావున్న శూన్యాకాశంలోకి పెద్దిభుజం మీదుగా చూసింది లక్ష్మి.

నెహ్రూజీ!

(1)

మనకు సోషలిజం మొదటిపాఠం నేర్పిందీ,
అంతర్జాతీయ నిశాలభావం అలవర్చిందీ,
స్వరాజ్య స్వరూపం చిత్రించి చూపించిందీ-
ఎవరు? నెహ్రూజీ - పండిట్ నెహ్రూజీ!

ఫాసిస్ట్ నిరంకుశ ప్రమాదం ముందే గుర్తించిందీ,
చైనా, అబీసీనియాల నన్నదమ్ములుగ చూచిందీ,
పీడిత ప్రజావిజయ గేయం వినిపించిందీ-
ఎవరు? నెహ్రూజీ - పండిట్ నెహ్రూజీ!

స్పెయిన్‌లో ఆశ్చాచారల్ చూచి వచ్చిందీ,
చుంకింగ్‌పై జాప్‌దురాక్రమణ గమనించిందీ,
బ్రిటన్ పాలకుల కుటిల విధానం పరికించిందీ-
ఎవరు? నెహ్రూజీ - పండిట్ నెహ్రూజీ!

ప్రపంచమంతా ఒకటవ్వాలని ఘోషించిందీ,
నీచ దురాక్రమణ నెదిరించేందుకు పిల్చిందీ
దేశరక్షణకై మహో నీరునివలె ముందురికిందీ-
ఎవరు? నెహ్రూజీ - పండిట్ నెహ్రూజీ!

ఐతే-తన చరిత్రనంతా యీరోజున మరచిందీ,
చరిత్రచూపే కఠోర సత్యాన్ని మరుగుపర్చిందీ,
దేశారిష్టక హోమాగ్ని నింట్లో రగిలించిందీ-
ఎవరు? నెహ్రూజీ - పండిట్ నెహ్రూజీ!

దేశరక్షణ సాధనలన్నీ చేతులార వొదిలీ,
జర్మన్ జపాన్ దాడులకై మనసార కాంక్షించే,
వారిని-మిత్రులని చెబుతూ కౌగిలించేది-
ఎవరు? నెహ్రూజీ - పండిట్ నెహ్రూజీ!

లక్షలాది ప్రజలన్నమన్నమని మరణించే,
విషాద సమయంలో విద్రోహానికి పురిగొల్పిన
వారికి-దేశభక్తులని పన్నదు లిస్తున్నది-
ఎవరు? నెహ్రూజీ - పండిట్ నెహ్రూజీ!

కాంగ్రెస్ పేరట అసత్యప్రచారం సాగించీ,
గాంధీజీ - మతిమాలినవాడని నిందించిన
ద్రోహులకీరోజు-తన హృదయం తెరుస్తున్నది-
ఎవరు? నెహ్రూజీ - పండిట్ నెహ్రూజీ!

దేశద్రోహపు కొడిగట్టి జపానుతోచేరీ,
పవిత్ర వంగభూమిపై బాంబులు గురిపించిన
'బోసు'ని-స్వతంత్రవీరుడని పొగడుచున్నది-
ఎవరు? నెహ్రూజీ - పండిట్ నెహ్రూజీ!

స్వాతంత్ర్యకాములొక నవ్య జగతిని సృష్టించే
సమయంలో ప్రజా విజయ ఘోష గుర్తించక,
సాటిసోదరుల నిర్లక్షిస్తూ-నిటాన్ని మరుస్తున్నది-
ఎవరు? నెహ్రూజీ - పండిట్ నెహ్రూజీ!

'మూలం' శ్రీ భారత్ భూషణ్ అగ్రవాల్.

'స్వేచ్ఛానువాదం' నార్ల చిరంజీవి.

పి. లక్ష్మీకాంత మోహన్

"నీమొకం! యెందుకేటి! సాయంతరం...." వడగాడ్పు దోచుకోబడి యీదురోమంటోన్న కొండమిట్టలవైపు కన్ను కొట్టింది మేస్త్రీ.

దువ్వా దుట్టీ కొట్టుకొన్నా కిలకిలమంటోన్న లక్ష్మికళ్ళు చెదిరాయి. చెమ్మగిల్లిన నయనాల్లో ఫాలభాగం నించి జారిన స్వేదబిందువులు యింకిపోయాయి. నాసికమీద చిరుచెమటలు పోశాయి.

"మరేం వర్వాలేదు. నీ కుంటి మొగుణ్ణీ, ముసలాళ్ళనీ సాకాలంటే యీ కూల్డబ్బులే సాల్తాయేటి?" మేస్త్రీ సముదాయించింది.

పెనిమిటి సంగతి యెత్తగానే, లక్ష్మి నీరుగారిపోయింది. అదివరకు లక్ష్మడు యీ కంపెనీలోనే పని చేసేవాడు. రెక్కలు ముక్కలు చేసుకొంటూ, కోరు పుట్టించే పూనుదువ్వతో, మేనేజరుగదమాయింపుతో, సూపర్‌వైజరు మేస్త్రీల దబాయింపుల్తో - వేగి వెనర్లైపోతున్నా, లక్ష్మడి అమాయికపు సరసాల్తోను, హాయి గొలిపే మాటల్తోనూ తాను యీకష్టాన్నంతా మరచిపోయేది.

అసలు తాను అత్తారింటికొచ్చి రెండేళ్లే అయ్యింది. ఇంతలో యీ 'మిత్తవ' వచ్చిపడింది. అది చచ్చే చలికాలం. పదిగంటలైనా మంచుపొగలు పోలేదు. లక్ష్మడు పొగాకు పెట్టెల్ని వరుసలో పెడుతున్నారు. చాలా పైకి పెట్టాలి. యింతలో వోపెట్టె లక్ష్మడి కాలుపైన పడింది. బుసబుస కాలు ఇంత లావుని వాచిపోయింది. మేనేజరు నా బాధ్యత కాదన్నారు: చచ్చినాడు! కాస్త కట్టన్నా కట్టించలేదు. ఆ షావుకారుదగ్గర అప్పుతెచ్చి ఆపరేషను చేయించకపోతే ఆ చలికాలంలో యింక బతికేవాడా?

ఇప్పుడు లక్ష్మడికి కొద్దిగా జ్వరం తగుల్తోంది. చుట్టుప్రక్కల వైద్యుడన్నమాట లేదు. ఇంటో కాచిపోసేవాళ్లు లేరు. చంటిపిల్ల యెప్పుడూ కేరుమంటూంటుంది. పెధవలు ఆ యెర్రని అగ్గిలో యింటికిపోయి పాలిచ్చుకు రావాలంట! కాస్త ఆలస్యమయితే..........

ఇదంతా లక్ష్మి దృక్పథంలో పిట్మ రీళ్లలా గిరాగిరా తిరిగింది. తన స్థితిని చూసికొని కన్నీరుగార్చింది. ఇంత కటాకటంటే ఈ గతి లేకపోవుసగదా అనుకొంది.

మరి యీ డబ్బు తీసుకొంటే? అమ్మో! తన ఇంటా వంటా లేదు యీ నీచపు కూటికి ఒడిగట్టటం! వోసారి తన సవితల్లి యేదో గద్దిస్తే, అయ్యకితెలిసి యింటోంచి వెళ్ళగొట్టాడు. అది మళ్ళావచ్చి యెంత బతిమాలినా విన లేదు అయ్య! అట్టాంటి కుటుంబం తనది. పైగా యీపని జేసి తన పెనిమిటిమొఖ మేమని చూస్తుందీ? అక్క చెల్లెళ్ళు వుమ్మరూ?

సరైన తైలసంస్కారంలేని ఆ శ్రామికురాలి శిరోజాలు చెదరివుంది. ఆణ్నికణాల్లా మెచ్చని స్వేదబిందువుల్ని నల్లగా పెంకుగడుతూన్న వదనంపై రాల్చాయి. లక్ష్మి సదురు చిటపటమన్నది. కనుగ్రుడ్లపై యెర్రనిచారలు లేచాయి.

'యేందోలేయ్! అట్టా ముడుచుక్కూచున్నావ్?'

'పెద్దీ.......!' లక్ష్మి కళ్ళలో నీరు గిర్రున తిరిగింది. బూడిద కుప్పలావున్న పొగాకు కంపెనీవైపు నీరసంగా చూసింది లక్ష్మి.

లక్ష్మిని చూడగా చూడగా, తుక్కుపొగాకులోవేసి కాల్చాలన్నంతక్కోపం వచ్చింది మేస్త్రీకి.

అయినా పెద్దికి జాలివేసింది. పిచ్చిగోవులాంటి లక్ష్మి కళ్ళని చూస్తావుంటే బలవంతం చెయ్యటం బాగాలేదనుకొంది. అయినా తప్పేముందీ? ఎంతమంది చెయ్యటం లేదు! పిచ్చిపిల్ల తన మేలుకేనని తెలుసుకోలేదనుకుంది మేస్త్రీ.

కాని యిది వొప్పుకోపోతే తన మేస్త్రీ గిరీ యేమన్నా వుంటుందీ? తను అసలే పనిచెయ్యలేదు. ఇంకో పనిలో యీ సుఖం....? అదీహా. తన కొడుక్కి మంచి బొందను తెచ్చి పలుగుర్లోనూ పైయ్యనిపించుకోవా లనుకొంది. మరి యిదంతా అప్పుడుంటుందా?

అయితే యీ చచ్చినాడు వస్తానన్న వాళ్ళతో పోవాలిగాని, రానన్నవాళ్ళని గూడా పట్టాలంటాడెందుకూ? ముండా క్లక్కు! అట్ల 'ఫూం' అంటూంటే తనబోటి దానికి వుషారుగాని, 'తుయ్యో మొర్రో'! (మిగతా 11 వ పేజీలో)

బాల బాలికలకు

అబ్బాయిలూ! అమ్మాయిలూ!

మీతో మాట్లాడిన చాలాకాలమయింది. ఇంతకాలం పత్రికలో దొడ్డమ్మ ఏమీ వ్రాయలేదని మీకు కోపం వచ్చింది కదూ? ముద్దుబిడ్డలైన బాలసంఘ సభ్యులు కొందరు పత్రికలో ప్రతివారం నాకు చోటు యివ్వమని సంపాదకుని డిమాండుచేస్తూ జాబులు వ్రాశారు కూడ. బిడ్డలు నన్ను హెచ్చరించినందుకు సంతోషం. ప్రతివారం వ్రాయలేకపోయినందుకు క్షమించండేం! ఏమైనా, మీకు నేను అమ్మనుగా!!

ఇకముందు ప్రతివారం వ్రాయడానికి ప్రయత్నించుతాను. సంపాదకులు మనకి స్థలం యిస్తామని వాగ్దానం చేశారుకూడ. ఈ వారం ఏమి వ్రాస్తుందంటారు?

గతనెల అంతా ఏ నోటవింటు అన్నా, 'ఆటంబాంబు' విచిత్రాలే! పత్రిక నిండా అణుబాంబు కథలే! జపాను నగరాన్ని ఒక్క దెబ్బతో సర్వనాశనం చేసిన ఆ బాంబు రహస్యం తెలుసుకోవాలని మీరు కోరుతారు గదూ? నేను ఏమంత తెలిసినదాన్ని కాదు. ఐనా ముద్దుబిడ్డలు మీరు అడుగుతున్నారు గనుక చెబుతాను. నాకు తెలిసినంతవరకు సులభంగా:

మనచుట్టూ అనేక వస్తువులు వున్నాయి. సబ్బు, గ్లాసు, పాలు, పంచదార, ఇనుము - ఇలా కోట్లకొలదీ వస్తువులున్నాయి. అసంఖ్యాకంగా కన్పించుతున్న యీ పదార్థాలన్నిటికీ ఏమైనా సంబంధముందా? అని మీరు తెలుసుకోవాలని ప్రయత్నించుతారు! అల్లాగే శాస్త్రజ్ఞులు కూడా పరిశోధన చేశారు. అనంతకోటి రూపాలతో గోచరమయ్యే పదార్థం యొక్క నిజతత్వం ఏమిటి? అని తెలుసుకోడానికి కృషి చేశారు.

ఏదైనా ఒక వస్తువును ముక్కలు కొడతా మనుకోండి: ఉదాహరణకు గాజు గ్లాసును బ్రద్దలుకొడతా మనుకోండి: చిన్నచిన్న ముక్కలవుతుంది. వాటిని ఇంకా చితుకగొడితే: రేణువులవుతుంది. వాటినింకా విభజించితే, సూక్ష్మరేణువులవుతుంది!

సైంటిస్టులు యిలా విభజించగా విభజించగా, అతిసూక్ష్మమైన అణువులు వచ్చాయి. ఇక వాటిని విభజించడం, చీల్చడం-లేక బద్దలుకొట్టడం-సాధ్యంకాదు అనుకొన్నారు. ఇలాంటి అణువుల కూడికవల్లనే ప్రపంచంలోని సకలపదార్థాలూ ఉత్పన్నమవుతున్నాయని ఆ శాస్త్రజ్ఞులు నిర్ణయించారు. మన దేశంలో కణాదుడనే ఋషి ఈ విషయాన్ని ప్రాచీనకాలంలోనే కనిపెట్టాడు. ఈ అణువులరూపం, బరువు, నిర్మాణం-మొదలైనవాటిలో వుండే భేదాలవల్లనే మనం చూసే అనంతకోటి వస్తువులు కలుగుతున్నాయని వారు తెలసికొన్నారు.

ఆధునిక యుగంలో సైంటిస్టులు యింకా చాలా పరిశోధనలు చేశారు. అనేక కొత్తవిశేషాలను కనుగొన్నారు. ప్రపంచంలోవున్న అనేకపదార్థాలను పరీక్షచేశారు. వాటిల్లోనుంచి 92 మూలపదార్థాలు బయటపడ్డాయి. ఈ 92 మూలపదార్థాల కలయికవల్లనే ప్రపంచంలో మనకు కనుపించే అనంతకోటి పదార్థాలు ఏర్పడుతున్నాయి. రసాయన శాస్త్రజ్ఞులు ఎన్ని పరిశోధనలు చేసినా, ఎంత విడదీయబోయినా, వీటిల్లోనుంచి భిన్నపదార్థాలు లభించలేదు. ఈ స్వతంత్ర పదార్థాలకు సైంటిస్టులు ఇంగ్లీషులో "ఎలిమెంట్స్" అని పేరుపెట్టారు. తెలుగులో 'తత్వము'లని పిలుస్తున్నారు.

ప్రపంచంలోవున్న వస్తువులన్నీ యీ 92 తత్వాలలో ఏవో కొన్నిటి సంయోగం వల్లనే ఏర్పడుతున్నాయి. ఉదాహరణకు నీరు తీసికొందాము. ఆక్సిజని, హైడ్రజని అను రెండు వాయుతత్వాలు కలసి నీరు అవుతోంది.

'డాల్టను' అను రసాయన శాస్త్రజ్ఞుడు యింకో విశేషాన్ని కనుగొన్నాడు. రసాయనిక విధానంవల్ల అణువును విభజించవచ్చు నన్నాడు. ఒక నీటి అణువును బద్దలుచేస్తే ఒక హైడ్రజని పరమాణువూ, రెండు ఆక్సిజని పరమాణువులూ, ఉంటాయని నిరూపించాడు. భిన్నభిన్న తత్వాల పరమాణువులు భిన్నభిన్నలక్షణాలు కలిగి ఉంటాయి. భిన్నతత్వాల పరమాణువులు సంయోగం చెందడంవల్ల ప్రపంచంలో మనం చూస్తున్న అనంతకోటి పదార్థాలు ఏర్పడుతున్నాయి. మనకు కన్పించే పదార్థాల కన్నిటికీ పునాది కేవలం యీ 92 రకాల పరమాణువులే.

ఈ పరమాణువులను విభజించడం, బ్రద్దలుకొట్టడం వారివారిందరకు సాధ్యం కాదనుకొన్నారు. ఐనా శాస్త్రజ్ఞులు విరామపడలేదు. ఇంకా ఎన్నో పరిశోధనలు చేశారు. చేస్తున్నారు.

అణువు అంటే ఎంత వుటుందో? అత్యల్పం. మీరు ఊహించవలసినా లేదు! నీటి అణువు అడ్డుకొలత సుమారుగా అంగుళంలో అయిదుకోట్లవంతు. హైడ్రోజని అణువు అంగుళంలో 10 కోట్లవంతు వుంటుంది. హైడ్రోజని పరమాణువు (ఆటం) అన్నిటికంటే చిన్నది. అందుచే దీనినే అణువులభారాన్ని లెక్కించడానికి కొలతబద్దగా వినియోగించుతారు.

పరిశోధన చేయగా, చేయగా సైంటిస్టులు పరమాణువు రహస్యాన్ని కూడా కనిపెట్టారు. సూర్యుని చుట్టూ గ్రహాలు తిరుగుతుంటాయని మీరు యిదివరకు చదివే వుంటారు. ఆ సూర్యకుటుంబం మాదిరిగానే వుంటుంది పరమాణువు నిర్మాణం కూడా!

పరమాణువు (ఆటం) నిర్మాణం యీ విధంగా వుంటుందని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు: మధ్యగా సూక్ష్మమైన 'న్యూక్లియసు' వుంటుంది. చుట్టూ 'ఎలెక్ట్రాను'లు తిరుగుతుంటాయి. న్యూక్లియస్‌నే 'ప్రోటాను' అని కూడా పిలుస్తారు. విద్యుత్ప్రసారంవల్ల ఎలెక్ట్రానులు న్యూక్లియసుచుట్టూ సెకండుకు 180,000 మైళ్ళ వడిగా తిరుగుతూవుంటాయి.

ఉదాహరణకు, హైడ్రోజని పరమాణువులో ప్రోటాను, దానిచుట్టూ ఒక ఎలెక్ట్రాను తిరుగుతుంటుంది. ఇది అన్నిటికంటె చిన్నదగుటచే ఈ పరమాణువు భారం ఒకటి అని సైంటిస్టులు లెక్కించారు. దీనితో తక్కిన పరమాణువులను కొలుస్తారు.

నిజంగా పరమాణువులో ఎంత బ్రహ్మాండమైన రహస్యం ఇమిడివుందో చూచారా! దీన్లో ఆటం గురించి చెప్పాను. ఆటం బాంబును గురించి మరోసారి చెబుతా! బిడ్డల్లారా వెళ్ళివస్తా; సెలవిస్తారా!

— దొడ్డమ్మ

దొంగ మార్కెట్లు

ఒంగోలు తాలూకా పొందూరుగ్రామంలో కటకం నరసింహం, గోనుగుంట కొండయ్య, ఇమ్మడిశెట్టి నరసింహస్వామి, కనమర్లపూడి సుబ్బరాయుడు అనువారు మెట్టూరుమల్లు, పొప్ల యను గుడ్డలకోటాను సీలింగు రేట్లకు అమ్మక అధిక లాభాలకు, దొంగమార్కెట్టులో అమ్మసాగారు. రైతుసంఘ వర్కర్లు, సరకును బయటపెట్టి సీలింగురేట్లకు అమ్మమంటే, మా ఇష్టం - అడగటానికి మీరెవరు అని బూతరించారు.

ఇమ్మడిశెట్టి నరసింహస్వామి ఎలాగైతేనేం దిగివచ్చి గతమాసం 10 వ తేదీ తన వద్దనున్న రెండుతాన్ల మెట్టూరు మల్లును సీలింగురేటుకు అమ్మాడు. కరణానికి ముఖ్య స్నేహితుడైన బొరినేని వెంకట కృష్ణయ్య పాదాలశెం నుండి వచ్చి తనకు 10 గజాల మల్లు కావాలన్నాడు. ప్రజలందరికి కావాలి, కాబట్టి తనకు ఒక్కనికే 10 గ॥ యిచ్చుటకు వీలులేదని రైతుసంఘవర్కర్లు చెప్పారు.

మరునాడు యీ రైతు కరణం దగ్గరకు పోయి రైతుసంఘవర్కర్లు తనకు 10 గ. గుడ్డ యివ్వకుండా చేశారని రిపోర్టు చేసుకొన్నాడు. కరణం అవర్తకుని పిలిపించి ఇకమీదట సీలింగురేటుకు అమ్మకుండా చేయించాలని చూచాడు. రాత్రి 10 గంటలకు రైతుసంఘ వర్కర్లు తనయింటిమీదకు దొమ్మీకివచ్చి ఒక తాను చోరీ చేశారని ఒక స్టేటుమెంటు వ్రాసియివ్వమని కూడా అతన్ని ఒత్తిడిచేసినట్లు తెలుస్తూంది. కాని వర్తకునికి యిట్టి పచ్చిఅబద్ధపు స్టేటుమెంటు యిచ్చుటకు ధైర్యం చాలలేదు.

ఒక మీటింగు ఏర్పాటుచేసి, దానిలో కరణంయొక్క లంచగొండితనాన్ని బ్లాకు మార్కెట్టుకి ఎలా మద్దతిస్తున్నాడో ప్రజలకు కండ్లకు కట్టినట్లుచెప్పారు రైతుసంఘంవారు.

మరునాడు కరణం తనమాట వింటారనుకున్న గ్రామపెద్దలను కొందరిని పిలచి, "చూశారా, నన్నుగూడ మీటింగులో అలా మాట్లాడుతుంటే ఒక్కరయినా మాట్లాడలేదు." అని వాపోయాడు. "కుక్క కాటుకు చెప్పుదెబ్బ" లాగ మీటింగులో చెప్పినదంతా నిజమన్నారు ఆరైతులు.

అన్ని ప్రయత్నాలు విఫలమయినయి. మరో ఎత్తువేశాడు. టంగుటూరి సబ్ యిన్‌స్పెక్టరుగారి వద్దకువెళ్ళి వర్తకులను మరల పిలపించి, రైతుసంఘ వర్కర్లు దొమ్మీచేశారని స్టేటుమెంటు యిమ్మని సబ్ యిన్‌స్పెక్టరు ఎదుట నిర్బంధించారు కరణంగారు. వర్తకులు స్టేటుమెంటు యివ్వనిరాకరించారు. కథ అడ్డం తిరిగింది. కరణంగారు నిరాశతో యింటికి వచ్చారు.

అంతటితో ఆగలేదు ఈకరణం. గ్రామంలో కలరా వ్యాపించింది. పరిస్థితులు తీవ్రమయాయి. ఈ విషయాన్ని హెల్తుడిపార్టుమెంటుకి రిపోర్టు చేయిండని రైతుసంఘ వర్కర్లు మునసబును అడిగారు. మునసబు కరణంతో ఆలోచించాడు. రైతుసంఘంమీద అక్కసుకొద్దీ రిపోర్టు యివ్వకుండా చేశాడు కరణం. ఇలా దొంగమార్కెట్టుకు మద్దతువిలుస్తూ, దాని నరికడుతున్న రైతుసంఘంపైని అక్కసుకొద్దీ గ్రామప్రజల ప్రాణాలతో కూడా చెలగాటమాడడానికి తెగిస్తున్న ఈ కరణం పై అధికారులు తగిన చర్య తీసుకోవాలి. ప్రజలు ఇతన్ని ఏకముఖంగా ఎదుర్కోవాలి.

ఆత్మకూరులో

నెల్లూరుజిల్లా ఆత్మకూరులో పరిటాల వెంకట సుబ్బయ్య అనే వర్తకుడున్నాడు. ఈమధ్య ఇతను మెట్టూరు లాంగ్‌క్లాత్ అధిక ధరకు అమ్మాడు. అప్పుడు (4-8-45 న) అసిస్టెంటు కమర్షియల్ టాక్సు ఆఫీసరు కొన్నవారివద్ద, కొంతమంది సాక్షులవద్ద స్టేటుమెంట్లు తీసుకున్నారు. కాని ఇంతవరకు (24-8-45) (మిగతా 8 పేజీలో)

కమ్యూనిస్టు నాయకునిపై సి. టి. ఆక్టు ప్రయోగం!

రాజోలు తాలూకా వ్యవసాయకూలీసంఘ కార్యదర్శి కానేటి మోహన్‌రావుగారిలా వ్రాస్తున్నారు:

ది 10-8-45 వ తేదిని తూర్పుగోదావరి జిల్లా కలెక్టరుగారు ఒక నోటీసు జారీచేసారు. దానిద్వారా తెలుపబడ్డ విషాదవార్తను వినగానే మా తాలూకా రైతుల, కూలీల గుండెలు బ్రద్దలైనవి. కంట నీరు ప్రవహించిందంటే అతిశయోక్తిగాదు. వారి ఏకైక నాయకుడు, ముద్దుబిడ్డడు, జిల్లా వ్యవసాయ కూలీసంఘాధ్యక్షుడున్నైన, కందికట్ల నాగభూషణంగారిపై సి.టి. ఆక్టును బనాయించడమంటే కూలీ-రైతుల స్వాతంత్ర్య హక్కును, పౌరసత్వ హక్కులను, వారి రక్షణ స్థావరాలను సర్వనాశనం చేయడమన్నమాట.

1942 వ సంవత్సరములో భారతదేశమంతటా రాజకీయ అల్లర్లు జరిగేరోజులు. మా తాలూకాలో అదే పరిస్థితుల్లో భూస్వాములకు -వ్యవసాయ కూలీలకుమధ్య ఘర్షణలుప్రారంభమయ్యాయి. ప్రజలను, వారి నాయకులను, అణచే రోజుల్లో యీ నిరంకుశ భూస్వాములు ప్రభుత్వానికి అండగాచేరారు. మానాయకులపై దొమ్మీకేసులు, సెక్యూరిటీ కేసులు, కూపీ కేసులు - అని ఇవనే తారతమ్యము లేకుండా కేసులుబనాయించారు. స్త్రీ పురుషుల తలలు గొరిగించారు. లాఠీ చార్జీలు విపరీతముగా అమలు జరిపారు. కామ్రేడ్ రేపాక సూర్యనారాయణను సుమారు 60 దెబ్బలు కొట్టి, త్రాగుటకు అంబలి నీరు యిచ్చి జైలుకు పంపించారు. మరుపురాని మా సూర్యనారాయణ కూలీ సంఘాలను నిర్మించుతూ అసువులు గోల్పోయాడు.

ఆ రోజులలోనే మా నాయకుడు కందికట్ల నాగభూషణంగారిపై ఒక దొమ్మీకేసు, ఒక కూపీ కేసు, ఒక సెక్యూరిటీకేసు, ఒక రివాల్వరు కేసు బనాయించారు. కాని అమలాపురం సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగారు పై అన్ని కేసులను ఉపసంహరించవలసినదిగా పోలీసువారికి తెలియబరచారు

కాని మా రాజోలు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు జనాదిసత్యనారాయణగారు రివాల్వరు కేసును మద్రాసు హైకోర్టులోరివిజన్ చేయగా ఒకసంవత్సరము కఠినశిక్ష విధించారు. రాజమండ్రి సెంట్రలు జెయిల్లో కాలముగడిపి, అరాజక పరిస్థితులలో తిరిగివచ్చి, చెదరిపోయిన వ్యవసాయ కూలీలను-రైతులను కూడగట్టి, సంఘములను తిరిగి ఆర్గనైజుచేసి, బ్రహ్మాండమైన రైతు-కూలీ సామరస్యాన్ని సాధించారు. ఈయనకృషిఫలితంగా చోరీలు, పరస్పర కలహాలు, దొమ్మీలు, తగాయిదాలు, చివరకు కుటుంబ కలహాలు కూడ నశించినవి. ఐకమత్యం సమకూర్చబడినది. పోలీసు దౌర్జన్యాలకు మార్గాంతరించినవి. పార్టీకక్షలకు పుట్టినిల్లయిన దిండిలో రైతు-కూలీ సామరస్యం ఏర్పరుపబడింది. అడబాల బాపన్న నాయుడుగారి లాంటి నిరంకుశుల ఆటలు అరికట్టబడినవి.

లక్ష 48 వేల జనాభాగల మాతాలూకాలో ధాన్యం, బియ్యం సప్లయిలేక, బ్లాకుమార్కెట్టులో బియ్యం బస్తా 26 రూపాయలకు కొనలేక, పేదలు అల్లాడిపోతున్న యీరోజులలో నాగభూషణంగారు జిల్లాకలెక్టరు, అమలాపురం డిప్యూటీ కలెక్టరుగార్ల యొద్దకు డిప్యుటేషనువెళ్ళి ఇతర తాలూకాలనుండి ధాన్యం సప్లయిసంపాదించి, ప్రజలమన్ననలను బడసి సక్రమమైన పంపకము చేయుటకు వెంటనే వాలంటీరు దళాలను, ఆహారకమిటీలను ఏర్పాటు చేశారు. యీ లక్షన్నర ప్రజల మన్ననలనంది, వారి ప్రేమకు పాత్రుడైన మా నాగభూషణంగారిపైన సి టి. ఆక్టు బనాయించడమంటే, శుద్ధ అన్యాయం. తాలూకాలోని కో-ఆపరేటివులకు 100 యకరములు సంపాదించారు. అవసరమైతేమాలక్ష 60 వేల జనాభా, అదాలగోపాలము కలెక్టరు వద్దకేగాదు-గవర్నరు వద్దకుకూడా వచ్చి మా కామ్రేడ్ త్యాగశీలతను నిర్ధారణ చేయగలము. ప్రజా నాయకులపైన సి. టి. ఆక్టు అమలు జరపడమంటే, మా ప్రజల ఆత్మగౌరవాన్ని కించ పరచడమన్నమాట. ఎరుక, ఏనాది, పిండారి మొదలగు దొంగజాతులపైకూడ ఈ ఆక్టును రద్దుచేయాలని ఆందోళనజరిగే ఈ రోజులలో ఇలా ఈచట్టాన్ని వర్తింపజేయడం అనాగరిక విషయం.

పీడిత ప్రజల హక్కులను, కార్మికకర్షక పరిపాలనను స్థాపించడానికి కంకణంకట్టిన సుప్రసిద్ధ కమ్యూనిస్టునాయకుడు, రైతుకూలీ నాయకుడు, జిల్లా వ్యవసాయకూలీ సంఘాధ్యక్షుడు, తాలూకా రైతుకమిటీ సభ్యుడు, షెడ్యూల్డుతరగతుల కార్యనిర్వాహకసభ్యుడు ఐన మా కామ్రేడ్ నాగభూషణంపై యీ సి. టి. ఆక్టును రద్దుచేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాను. మన నాయకులను రక్షించుకొనుటకు ప్రభుత్వంపై ఆందోళన చేయవలసినదిగా సోదరసోదరులను హెచ్చరించుచున్నాను.

★

ది 29-8-45 తేదిన బుధవారం పగలు 10 గంటలకు రాజోలు తాలూకా వ్యవసాయ కూలీసంఘ కార్యనిర్వాహకవర్గము కానేటి మోహనరావుగారి అధ్యక్షతను పరినేటిపల్లిలో జరిగినది. తాలూకాలోని ముఖ్య సమస్యలపై చర్చలు జరిగినవి. జిల్లావ్యవసాయ కూలీసంఘ ప్రెసిడెంటు కందికట్ల నాగభూషణంగారు కూడ సభకు హాజరైరి.

ఆహారసమస్యను పరిష్కరించుటకు ఒక కమిటీని వేయుటకును, 8 సెంటర్లలో ధాన్యము -, బియ్యము పంపకమును సక్రమముగా జరుపుటకును, వలంటీరు దళమును తయారుచేయుటకును, కార్మికకర్షక నాయకుడును, జిల్లా వ్యవసాయ కూలీసంఘ అధ్యక్షుడును అయిన కందికట్ల నాగభూషణంగారి మీద, తదితరుల మీద అమలు జరుపనున్న సి. టి. ఆక్టును రద్దుచేయ వలసినదిగాను, నివేశనస్థలములు, బంజరు భూములు వ్యవసాయ కూలీసంఘాలకు యివ్వవలసినదిగాను, కరువు అధికంగాయున్న యీ తాలూకాలో గవర్నమెంటుషాపుద్వారా ధాన్యమును విరివిగా సకాలములో అందజేయవలసినదిగాను; రాజకీయఖైదీలను విడుదల చేయవలసినదిగాను, హరిజన పేటలలో నూతులు త్రవ్వించుటకున్నూ-ప్రభుత్వాన్ని కోరుతూ, యీసంఘంవారు ఏకగ్రీవముగా తీర్మానించారు.

★

రాజోలుతాలూకా షెడ్యూల్డ్ జాతుల క్రైస్తవ ఫెడరేషను కార్యదర్శి టి. జీవరత్నంగారిలా రాస్తున్నారు:

తూర్పు గోదావరిజిల్లా వ్యవసాయకూలీ సంఘాధ్యక్షులైన కందికట్ల నాగభూషణం గారిపై సి. టి ఆక్టును ఎందుకు పెట్టదలచినారో కోరుతూ 18-8-45న జిల్లా కలెక్టరుగారు పంపినట్లు తెలియుచున్నది. ఈ వార్త తెలియగానే, రాజోలుతాలూకాలో కూలీలందరు ఆశ్చర్యపడిరి. స్కూలుఫైనలు వరకు చదువుగాని, రైతు కుటుంబంలో పుట్టి, కూలీల హక్కులకై 5 సంవత్సరాలుగా వ్యవసాయ కూలీల శ్రేయస్సు కొరకు పాటుపడు చున్నారు. పరతస్వాతంత్ర్యాన్ని ఒప్పుకొంటూ, మాఫెడరేషన్‌కుఎంతో సహాయపడుతున్నారు. జైలునుంచి1944జులైలో తిరిగివచ్చి, చెదరిపోయిన కూలీలను కూడదీసి, రైతు - కూలీలమధ్య సామరస్యం నెలకొల్పుచేయుచున్నారు. కూలీల - రైతుల మన్ననల పొందుచున్న యీ కార్మికనాయకునిపై సి. టి. ఆక్టును రుద్దడం విచారకరం. వెంటనే ప్రభుత్వం తమ ఉత్తరువును ఉపసంహరించుకొనవలసినదిగా కోరుచున్నాము.

అనకాపల్లి గుమాస్తాల సంఘం

అనకాపల్లిలో గుమాస్తాల సంఘంపెట్టి రెండేళ్ళయింది. ఈ సంఘ స్థాపనతో అక్కడి గుమాస్తాల జీవితంలో నూతన పరిస్థితులేర్పడ్డాయి. సంఘంద్వారా తీవ్రంగా ఆందోళన చేసిన ఫలితంగా వారి జీతాలు నూటికి 75 వంతులు పెరిగాయి. ఆదివారం సెలవు పొందగలిగారు. వివిధ ప్రాంతాల్లోని కరువు బాధితులపట్ల తమ బాధ్యతలను గుర్తించి, శక్తికొలంది వారికి సహాయం అందజేశారు. రేషనింగు డిపోలను స్థాపించడంలోను, లైసెన్సులు పంచడంలోను ఇతోధికంగా తోడ్పడ్డారు.

ఈ సంవత్సరంలో ప్రతి గుమాస్తాకు ఒకనెలజీతం బోనసును సాధించారు. గుమాస్తాలకు వైద్యసౌకర్యం గురించి కూడా సంఘం శ్రద్ధ తీసుకుంటూంది. ఇలా దినదినాభివృద్ధి పొందుతూన్న ఈ సంఘం గతమాసం మొదటివారంలో ద్వితీయవార్షికోత్సవం ఉత్తేజకరంగా జరుపుకుంది. "జాతీయ ప్రభుత్వంకావాల"ని ఎలుగెత్తిచాటారు. షాపు అసిస్టెంట్సు ఆక్టును, వారంసెలవులచట్టాన్ని వెంటనే అమలుజరపాలని కోరారు. శ్రీ పాలకోడేటి గురుమూర్తిగారు, బొన్నలగడ్డ రామలింగయ్య, రాష్ట్ర షాప్ ఎంప్లాయీస్ యూనియన్ ఆర్గనైజరు జన సీతారామాంజనేయులు గారు, ఇతర ప్రముఖులు ఉపన్యసించారు.

నిమ్నజాతుల ఫెడరేషన్ ప్రచారం

గూడూరుతాలూకా (నెల్లూరుజిల్లా)నిమ్నజాతుల ఫెడరేషన్ సహాయ కార్యదర్శి మంత్రి వెంకట కృష్ణయ్యగారి నాయకత్వాన ఒక ప్రచారకదళం 5 గురితో మనుబోలు బయల్దేరి, వరదసమూరు - చెర్లోపాలెం మొదలగు 15 గ్రామాల్లో అఖిలభారత నిమ్నజాతుల ఫెడరేషన్‌యొక్క ఆశయాలను గురించి ప్రచారం చేశారు. దాదాపు 1500 మంది యీ సభలకు హాజరయారు. కొవ్వలి గ్రామములో సవర్ణ భూస్వాములు నిమ్నజాతుల ఫెడరేషన్ నాయకులపై జరిపే దుండగాలను ఖండిస్తూ తీర్మానాలు జరిగాయి. మనుబోలు గ్రామంలో మాల మాదిగలమధ్య ఐక్యతను సాధించుటకై ప్రయత్నాలు ప్రారంభమయాయి. మదనూరులో జిల్లాబోర్డువారి హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలకు హెడ్‌మాష్టరుగారు నిమ్నజాతులవారిని విద్యార్థులుగా తీసుకోవడం లేదు. ఈ ప్రచారం ఫలితంగా 38 మంది విద్యార్థులు చేర్చుకోబడ్డారు.

★

తూర్పుగోదావరిజిల్లా నిమ్నజాతులవిద్యార్థి సంఘ ఆహ్వానసంఘ సమావేశం శ్రీ కె. అప్పారావుగారి అధ్యక్షత క్రింద 30-8-45 న కాకినాడలో సమావేశమై ఈ క్రింది తీర్మానం చేసిరి:

రాబోవు ఎన్నికలలో షెడ్యూల్డు తరగతులకు ప్రత్యేక నియోజకవర్గములను ప్రభుత్వం అమలు జరుపవలెను. మైనారిటీ దాటిన ప్రతి వ్యక్తికి వోటింగుహక్కుండవలెను.

5 వ విశాఖజిల్లా విద్యార్థి మహాసభ

విజయనగరం: సెప్టెంబరు 15, 16 తేదీలలో

అధ్యక్షులు:

శ్రీ వై. విజయకుమార్ బి. ఎస్. సి.

ప్రారంభకులు:

శ్రీ మన్‌మోహన్‌మిశ్రా ఎం. ఏ. బి. ఎల్ (ఒరిస్సా)

వైజ్ఞానిక సభ ప్రారంభకులు

శ్రీ మేకాపట్టాభిరామయ్య (కాకినాడ)

కాకినికొట్టి గద్దకువేసే అవకతవక విధానాన్ని

ప్రభుత్వం మానుకోవాలి

—///—

పైనినాదాన్ని బెజవాడ బ్రాంచిలోని రైల్వే కార్మికులు తమ "సర్వీసు సెక్యూరిటీవార" సందర్భంలో జరుపబడిన సభలలో ఐక్య కంఠంతో చాటారు. యుద్ధానంతరం మిలిటరీలో నుంచి వచ్చువారికి పని కల్పించడానికిగాను 1-8-42 నుంచి రైల్వే పనిలో చేరిన 2 లక్షల రైల్వే కార్మికులను తీసివెయ్యాలనే స్కీమును ప్రభుత్వం అమలు జరపటం మొదలుపెట్టింది. ఎస్. ఐ. రైల్వే గోల్డెన్ రాక్ వర్కుషాపులో 22 మంది యీస్కీము ననుసరించి తీసివేయబడ్డారు.

దీనికి వ్యతిరేకంగా కార్మికుల ఐక్యతా బలాన్ని సమీకరించాలని ఎమ్. ఎస్. ఎమ్. రైల్వే యెంప్లాయీస్ యూనియన్ "సర్వీస్ సెక్యూరిటీ" వారమును ఆగస్టు 20నుంచి 27 వరకుపాలని అన్ని బ్రాంచీలకు పిలుపునిచ్చింది.

22 మంది పనివారిని తీసివేశారనగానే గోల్డెన్‌రాక్ వర్కుషాపులోని 8 వేల మంది కార్మికులు వర్కుషాపు అధికారియైన చీఫ్ మెకానికల్ యింజనీరు బంగళా ముందర నిరసన ప్రదర్శనమును జరిపి, తమ సోదర కార్మికులనందరిని తిరిగి పనిలోపెట్టించుకునే విషయంలో వారు సాధించిన గొప్పవిజయం ఎమ్. ఎస్. ఎమ్. రైల్వే కార్మికుల నందరిని ఉత్సాహపర్చింది. కార్యదీక్షకు పురికొల్పింది. రెండు లక్షల కార్మికుల నోటిదగ్గర కూడును తీసివేసే ప్రభుత్వపు నిరంకుశ స్కీమును వ్యతిరేకించటములో బెజవాడ బ్రాంచి రైల్వేకార్మికులు సర్వీసు సెక్యూరిటీ వారములో తమ ఐక్యతా బలాన్ని చాటుటకు దీక్షపూనారు.

వివిధ స్టేషన్లలో యేర్పడియున్న స్టేషన్ కమిటీలలోని సభ్యులు డొంకికమిటీ పంపిన నోటీసులను పంచుతూ "సెంపరరీ కార్మికులను నిరుద్యోగ సమస్యనుంచి కాపాడాలి. దీని విషయమై మన ఐక్యబలాన్ని ప్రకటించాలి" అనిప్రచారంచేశారు. ఆదివారం, బెజవాడ గుడివాడ, తాడేపల్లి, మాజిపీను, ఏలురో, బాపట్ల, బందరు, ఒంగోలు కేంద్రాలలోను, గ్యాంగు పనివారలు యెక్కువగా వున్న మాచవరంలోను బహిరంగసభలు జరిగాయి.

రాజమండ్రి బ్రాంచి రాజమండ్రి, సామర్లకోట, కాకినాడ, నిడదవోలు కేంద్రాలలో సభలు జరిపి యీ నిరుద్యోగ సమస్యకు వ్యతిరేకంగా దాదాపు 2000 మందిని సమీకరించింది. గుంటకల్, బళ్లారి, హాస్పేట్, ద్రోణాచలం, గుత్తి, హిందూపూర్, రాయిచూర్ కేంద్రాలలో బహిరంగసభలు జరిగాయి. బిట్రగుంట, దమకొండ బ్రాంచెస్ అనేక కేంద్రాలలో మీటింగులను జరిపిప్రభుత్వపు అవకతవక స్కీమును ఖండించినయి. ఈ సభలద్వారా వందలకొలదిగా సమీకరించబడిన కార్మికులందరు, "యేకంగా నిలబడతాము. మా వుద్యోగాలను నిలబెట్టుకోటానికి దీక్షతో పోరాడుతాం". అని ప్రతినబూనారు. కార్మికులు యీవారంలో జరిపిన మీటింగులతో తమ పని పూర్తిఅయిందనే భ్రమలో లేరు. అనుదినం మీటింగులను జరుపుతున్నారు. సోదర కార్మిక సంఘాలతో కలిసి ఆందోళన చేస్తున్నారు.

కొందరికి భుక్తి కల్పించటానికిగాను మరి కొంతమంది యొక్క భుక్తివినాశనం చెయ్యాలనే ప్రస్తుత పరాయిప్రభుత్వం, రైల్వేబోర్డుల అక్రమవిధానాన్ని యీ సభలన్నీ యేకగ్రీవంగా ఖండించినయి.

ఎవరివుద్యోగాలనూ తీసివేయ నవసరం లేకుండా, యింకా వుద్యోగాలను యెంతమందికైనా కల్పించాలంటే, ఐంటరైల్వేలైన్లను వేయవలసి వుంటుంది. ఎత్తివేయబడిన పాత రైల్వేలైన్లను తిరిగి స్థాపించాలి. కొత్త రైల్వేలైన్లను దేశమంతటా నిర్మించాలి. ఎంజిన్లను తయారుచేసే పరిశ్రమను స్థాపించాలి. కొత్తవర్కుషాపులను స్థాపించాలి. విమానపరిశ్రమను నిర్మించాలి.

ఇలాంటి పారిశ్రామికాభివృద్ధి పొందనివ్వకుండా పురాతన ఆర్థిక స్థితిలోనే భారతదేశాన్ని పెట్టి దోచుకుంటున్న ప్రస్తుత అక్రమవిధానంపోవాలంటే, పరాయిప్రభుత్వం పోయి స్వతంత్రదేశం కావాలి. కాంగ్రెస్ - లీగుల ఐక్యతతో కూడిన ప్రజాతంత్ర ప్రభుత్వమేర్పడాలి-అని కోరారు కార్మికులు.

కర్నూలు మున్సిపల్ కార్మికులపై దాడి

కర్నూలు మున్సిపల్ వర్కర్లులో 15 మందిని గత మాసం మొదటి తేదీ నుండి పనిలోనుంచి తీసివేస్తామని హెల్తాఫీసరు నోటీసు జారీచేశారు. దానిపైని మున్సిపల్ వర్కర్ల తరపున యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు హెల్తాఫీసరుని కలుసుకున్నారు. జీవితమంతా మున్సిపాలిటీలోనే పనిచేస్తూ వచ్చిన ఈ 15 మందిని ఇప్పుడు తీసివేస్తే, గ్రాట్యూటీగాని, ప్రావిడెంటు ఫండుగాని లేని ప్రస్తుత పరిస్థితుల్లో వారిగతేమి కావాలని విజ్ఞప్తి చేశారు. వారిలో 60 సంవత్సరాలు నిండినా పనిచేయగలశక్తి ఉన్నవారిని మరి 6 నెలలు పనిలో ఉండాలని కోరారు. నోటీసు ఇచ్చినవారిలో ఇలాంటివారు 6 గురు ఉన్నారు మిగిలిన వారిలో ముగ్గురి తరఫున వారికి సంబంధించినవారినే పనిలోకి తీసుకోవాలని, తక్కినవారు బాగా పనిచేయగలవారు కాబట్టి, అసలు తొలగించకూడదని చెప్పారు.

ఈకోరికల కంగీక (మిగతా 7వ పేజీలో)

(మిగతా 7వ పేజీలో)

వరంగల్లులో

తోళ్లపరిశ్రమదారుల అక్రమచర్యలు

వరంగల్లు తోళ్ళకార్మికసంఘ అధ్యక్షకార్యదర్శులు జె యోహాన్, కె. రంగారెడ్డిగార్లు ఈ దిగువ ప్రకటన పంపారు :

వరంగల్ పట్టణము చుట్టుప్రక్కలను 34 తోళ్ళకార్ఖానాలున్నాయి. వీనిలో సుమారు 2000 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరి జీవితపరిస్థితులు మహా అధ్వాన్నంగా వున్నవి తక్కువ జీతాలు. యజమానుల చేత నిత్యమూ తిట్లు - దెబ్బలు, కార్మికుల భార్యాలపిల్లలమీద, అక్కచెల్లెండ్రమీద అఘాయిత్యాలు-ఇవన్నీ ఈకష్టజీవులకు నిత్యనైవేద్యాలు.

తొమ్మిదినెలల క్రితం

సుమారు తొమ్మిది నెలల క్రితం వీరు తమ సోదరులైన ఆజంజాహిమిల్సు (టెక్స్టైల్సు) కార్మికులను చూసి, వుత్సాహపడి తమ యూనియన్ని నిర్మించుకున్నారు. నూటికి నూటమంది అందులో జేరారు. సగర్వంగా, "మేమంతా యూనియన్ వాళ్ళము" అని చెప్పుకో ప్రారంభించారు. వీరు తమ ఐక్యత ద్వారాను, ఆందోళన ద్వారాను కొద్ది దినాల్లోనే స్థానిక అధికారవర్గాన్నీ, ఆంధ్ర మహాసభ, యిత్తెహాదుల్ముసల్మీన్ మొదలైన ప్రజాసంఘాల నాయకులను కదలించగలిగారు. యజమానులకు-కార్మికులకు మధ్య ఒక సామరస్య సంఘ మేర్పడింది. అది యీ దిగువ నిర్ణయాలు చేసింది. ఇరుపక్షాలు వీటికి అంగీకరించాయి.

1. కార్మికులకు ప్రతిరోజు ఒకటిన్నర యూనిట్ పని యివ్వబడుతుంది.

2. ప్రతి కార్మికునికి నెల ఒకటికి కనీసము 21 రూపాయిల జీతం ఇవ్వబడుతుంది.

3. నిర్ణీతపు పని పోగా అదనపు ప్రతి పనికి 6 అణాలు కూలి. (యీ పనులు యిదివరలో వుచితముగానే చేయించుకునేవారు).

4. కార్మికులుగాని, యజమానులుగాని 50 రోజులు ముందు నోటీసివ్వకుండా పని నాపుచేయరాదు.

యజమానులు నిర్విరేక యీ తీర్మానాల కంగీకరించారు కాని యూనియన్ మీద వారి కసి అధికము కాజొచ్చింది. మాటిమాటికి కార్మికులపైకి పోకిరులచేత దాడిచేయించ నారంభించారు. కార్మికుల నవమానపరచ ప్రయత్నించారు. కాని కార్మికులు రెచ్చిపోలేదు. తమ స్థానాల్లోనేనిలబడి యజమానుల అక్రమాల నన్నిటి నెదుర్కొన్నారు. తమ ఐక్యతను దిట్టపరచుకుంటూ వచ్చారు.

యజమానుల కుతంత్రాలు

యూనియన్ని విచ్ఛిన్నం చేయడానికి యజమానులు వేసిన ఒక యెత్తు - కార్మికులకు పని దొరకకుండా చేయడము. ఎలాగంటే - తోళ్ళు మార్కెట్‌లోనికి రావడమే లేదంటారు. యుద్ధపు ఆర్డర్లు ఆగిపోయిన వని సాకులు చెబుతారు. కాని అసలైన విషయాలు వేరు. యజమానులకు గూడా ఒక అంజుమన్ (సంఘము) వుంది. కార్మికులను లొంగదీయడానికి అది అమలుపరచే కార్యక్రమములోని భాగమే యిది. ఇప్పటికి 4 కార్ఖానాలు మూయించారు. 18 కార్ఖానాలలో క్షేమ క్షీ యూనిట్ వరకు మాత్రమే పని యిస్తున్నారు. కార్మికులకు 3, 4 అణాల కంటె హెచ్చుకూలి గిట్టుబాటు కాకుండా చేస్తున్నారు. తమ కట్టుబాటుకు అనుకూలముగా వుండని యజమానులను యీ అంజుమన్ ముఖ్యులు జరిమానాల ద్వారాను, మార్కెట్‌లో దరలు పెంచి, మరి యితరవిధాలా, పచ్చితోలులభించకుండా చేయడము ద్వారాను, కార్ఖానాలు అద్దెకు (బాడుగకు) దొరక్కుండా చేయడము ద్వారాను, లొంగదీయ ప్రయత్నిస్తున్నారు.

ఆందోళన

ఈ నెల, నెల పదిహేనురోజుల్లో పరిస్థితులు మరింతవిషమించాయి. యూనియన్ తరపున ప్రభుత్వానికివిషయాలన్నిటినిగురించి నివేదికలు పంపబడ్డాయి. కార్యకర్తలు స్థానిక తాలుక్దారు గారిని మూడు నాలుగు సార్లు కలుసుకొని హెచ్చరించారు. కాని లాభం లేకపోయింది.

24 ఆగష్టునాడు 1500 మంది కార్మికుల వూరేగింపు బయలుదేరి, తమ కోర్కెలను నినాదాలద్వారా తెలుపుతూ తాలూక్దారు వద్దకు వెళ్ళారు.

25 వ తేదీని తాలూక్దారు స్వయముగా వచ్చి కార్మిక ప్రతినిధులను, యజమానులను సమావేశపరచారు. యజమానులు యూనియన్ అక్రమ చర్యలంటూ (ఊరేగింపులు, నినాదాలు) యేమేమో యేకరువుపెట్టారు. ఈ యూనియనంటే కామిక మూట-ముల్లె సర్దుకోవలసిన వారమేనని మొరపెట్టుకున్నారు. కార్మిక ప్రతినిధులు స్పష్టముగా గత సామరస్యసంఘ నిర్ణయాల నమలు జరిపించాలని డిమాండు చేశారు. యజమానుల, కార్మికుల ప్రతినిధులే కాకుండా ప్రభుత్వ ప్రతినిధులతో కూడిన సాధికార విచారణ సంఘమేర్పాటు చేయవలసిందని కోరారు. తాలూక్దారు తానేమీ చేయజాలననీ యుద్ధమైపోయిందనీ, మీరు ఒక సంఘమేర్పాటు చేసుకొని నావద్దకు రావలసిందని చెప్పారు. కార్మికుల నీసూచన సంతృప్తిపరచలేదు. కార్ఖానాలు మూయరాదనీ, క్రొత్తతోళ్ళు వేయాలనీ, ప్రభుత్వము వెంటనే ఒక విచారణ సంఘమేర్పాటు చేయాలని కోరారు.

కార్మికులీ దిగువ కోర్కెల కొరకు ఆందోళన చేస్తున్నారు.

1. ప్రభుత్వం వెంటనే ఒక సాధికార విచారణ కమిటీ నేర్పాటుచేసి రాష్ట్రములోని తోళ్ళ కార్ఖానాల సమస్యలను మొత్తముగా విచారించవేయాలి అది తోళ్ళపరిశ్రమ శాశ్వతంగా (యుద్ధ పరిస్థితుల్లోనేగాక, శాంతి పరిస్థితుల్లోగూడ) పని (మిగతా 7వ పేజీలో)

(మిగతా 7వ పేజీలో)

ప్రజాశక్తి

చెరువు లోతట్టులో

వర్జీనియా పుగాకు పంటను ఆపుచేయాలి

—— సుంకర వీరభద్రరావు

తిరువూరు తాలూకాలో సుమారు 30 వేల ఎకరాల పల్లం చెరువుకింద సాగవుతుంది. కాని జమీందార్లు ఎన్నడూ చెరువులను మరమ్మతు చేయించిన పాపానపోరు. అనేక సంవత్సరాలుగా మరమ్మతులేక శిధిలావస్థలోవున్న చెరువులనుగూర్చి రైతులు ప్రభుత్వాధికారులకు, జమీందార్లకు ఎన్ని సార్లు మొరపెట్టుకొన్నా, వారి మొర అరణ్యరోదనమవుతోంది పండినా ఎండినా రైతులు జమీందారుకు శిస్తులు, యితర మొక్కుబళ్లు చెల్లించుకోవడం మాత్రం తప్పదు.

ఈబాధలిలావుంటే, గోరుచుట్టుపై రోకటిపోటన్నట్లు, తాలూకాలో 17 చెర్వులలో 4 సంవత్సరాలనుండి వర్జీనియా పుగాకువేస్తున్నారు. జమీందార్లవలంబించే యీ విధానం వల్ల రైతుల ఆహారపంటలకు తీరని నష్టం సంభవిస్తోంది. దీనివల్ల

— వర్జీనియా పుగాకువేసే చెర్వులలో నుండి నవంబరు నెలలోనే నీటిని తీసివేస్తారు (పంటకు నీరు అవసరమున్నప్పటికి)

— చెరువులు దున్నుట మూలంగా కోపులు పూడుతాయి.

— పాతనీరు చెర్వులలో వుండనందువ ముందుగా నారుపోసి, పకాలానికి నాట్లు వేసే అవకాశం లేకపోవుచున్నది.

— చేర్వులలో పాతనీరుంటే, తొలకరి వర్షం తోనై పకాలంలో నాట్లు పడుతాయి. కాని అట్లు జరుగనందున ఏటా 4 వేల ఎకరములలో 12 వేల బస్తాల ధాన్యం నష్టపడుతూంది.

— చెరువులలో నీరులేని ఫలితంగా, ఊటాధారంతోవున్న గ్రామబావులలోకూడ నీరులేక వేసవిలో పశువులు, మనుష్యులు తీవ్రబాధలు పడుట జరుగుతోంది.

గంపలగూడెం, కనుమూరు, మల్లేల వగయిరా చెరువులలో నీరు తీసివేయుటచేత, యీ దుస్థితి కలుగుతోంది.

శిస్తులభారంతోపాటు యీ కష్ట నష్టములు కూడ రైతులు అనుభవించుతున్నారు. జమీందార్లు తమ స్వార్థమునే ప్రధానంగా పెట్టుకొని, రైతుల కష్టకష్టాలను గుర్తించుటలేదు. కొన్ని చెరువులక్రింద య 1క 3 బస్తాల ధాన్యంనుండి 5 బస్తాల వరకు అంబారం చెల్లించవలసియుంది. (ఉ॥ రోలుపడిగ్రామం) య 1క రు 10 ల నుండి 18 ల వరకు శిస్తులున్నాయి. వ్యవసాయపు ఖర్చులు యకరానికి శిస్తులు కాక సుమారు రు. 50 ల వరకూ వుంటాయి. ఈవ్యవసాయపు ఖర్చులతోబాటు ఫలించినా, ఫలించకపోయినా శిస్తులు కట్టుట తప్పదు.

ఈవిధంగా తగినంత ఆదాయం లేకపోవడమేగాక, అపారమైన శిస్తుల భారంతో రైతాంగం నానాటికి కృంగి కృశించిపోతూంది. ఈదుస్థితి రైతులకే కాదు. పంటల నష్టంవల్ల యితర ప్రజానీకానికి కూడా కరువు ఏర్పడుతూంది.

తాలూకాలో నిన్న మొన్నటివరకు రైతులు నాట్లు వేస్తూనే వున్నారు. మరల నవంబరు మొదటివారమునకే పొగాకువేయు చెరువుల్లో నీరు తీసివేయుదురు. దీనివల్ల సుమారు 4 మాసములకంటె ఎక్కువకాలం పంటకు నీరువుండదు. ఈసంవత్సరం అప్పుడే పొగ నారు పోసి పెంచుతున్నారు. దీనివల్ల గలిగే అనర్థాలేమిటో పైనవివరించాను. చెరువులలో పుగాకు పెంచడం చట్టవిరుద్ధం గాబట్టి యిక ముందు అట్టిది జరుగకుండా ప్రభుత్వాధికారులుతగుచర్య తీసుకోవాలనికోరుతున్నాను

రైతుసోదరులారా! ఉపేక్ష వహించక జమీందార్లకు, ప్రభుత్వోద్యోగులకు మీకష్ట నష్టాలను తెల్పుతూ అర్జీలు పంపండి. చట్ట విరుద్ధంగా చెరువులనుండి నీటిని వెళ్ళగొట్టబూనిన జమీందార్లచర్యలకు ఐక్యతతో ఎదుర్కొండి. సంఘ బలంద్వారానే పైఅన్యాయాలను ఎదుర్కొన గలమనేది గుర్తించి నూటికి నూరుమంది రైతుసంఘాల్లోచేరండి.

(6 వ పేజీ తరువాయి) రించావన్నారు హెల్తాఫీసరు. 60 సంవత్సరాలు నిండినా, శక్తి వున్న 12 మంది తిరిగి ఉద్యోగాలకు దరఖాస్తు పెట్టుకొనాలన్నారు. అలాగే చేయించారు యూనియన్ నాయకులు. కాని హెల్తాఫీసరు ఆ దరఖాస్తులు తీసుకొని, గతమాసం 21 వ తేదీని వారినందరినీ వైద్యపరీక్షకు డి. యం. ఓ. దగ్గరకు పంపడానికి ఏర్పాట్లు చేశారు. దీనిని తెలుసుకొని యూనియన్ నాయకులే ఆ 12 మందిని వెంటబెట్టుకొని 21 వ తేదీని డి. యం. ఓ. వద్దకు వెళ్ళి, జరిగినదంతా వారికి వివరించి చెప్పారు. ఆ 12 మందినీ పరీక్షచేసి, వారిలో 7 గురిని ఉద్యోగాల్లో ఉంచవచ్చునని నిర్ణయం చెప్పారు. మిగిలినవారికి గ్రాట్యూటీ ఇవ్వవలసిందిగా మునిసిపాలిటీ అధికారులతో చెబుతానన్నారు. ఈవిధంగా యూనియన్ హెల్తాఫీసరు కుతంత్రాలను సాగనివ్వకుండా చేస్తూంది యూనియన్. కాని అతను ఏ విధంగాఅయినా వీరినిపనిలోనుంచి తీసివేయాలని చూస్తున్నాడు. ఇతరప్రాంతాల నుంచి క్రొత్తవారిని తెప్పించడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తూంది. తోటికార్మికులనోటిలో మన్ను కొట్టడానికి ఇతరప్రాంతాల కార్మికులు పూనుకోకూడదు.

(6 వ పేజీ తరువాయి) చేసేటట్లు, కార్మికుల జీవితపరిస్థితులు బాగుపడేటట్లు, సూచనలు చేయాలి

2. తోళ్ళ కార్మికుల హక్కులకొరకు చట్టాలు చేయబడాలి, ఇప్పుడున్న చట్టసమ్మతమైన రక్షణలను వర్తింపజేయాలి.

3 సామరస్య సంఘనిర్ణయాల నమలు పరచుటకు ఆటంకము కల్పించే దేవక్షమువారో విచారించాలి.

4. కార్మికులకు ఉచితవైద్య సహాయము కొరకు కార్ఖానాల ప్రాంతములో యజమానులు ఒక ఆసుపత్రిని యేర్పాటుచేయాలి.

5. వారానికి ఒకరోజు (ఆదివారము) శెలవుండాలి.

దినపత్రిక నిధి వసూళ్లు

క్రిందటి సంచికలో ప్రకటించిన మొత్తం —	47,5	1116

కృష్ణాజిల్లా

శ్రీయుతులు

వై. వి. రావు, పెనమకూరు	150	0 0

తూర్పు గోదావరి

గొత్తల కృష్ణ	58	0 0
ఏ. సుబ్బరామయ్య, బి ఏ ఆర్.ఏ.	30	0 0
జెహూరి రామరాజు, ఆత్రేయపురం	10	0 0
కుదుపూడి వెంకన్న, గొందిపొలం	5	0 0
చిల్లర వసూళ్లు, గొందిపొలం	4	0 0

నెల్లూరు జిల్లా

వెంకటగిరి

కదియాల నరసయ్య	25	0 0
సి. మోహనదాసు	25	0 0
రామమూర్తి	10	0 0
డాక్టరు వెంకటసుబ్బయ్య	5	0 0
ఒక సానుభూతిపరుడు	5	0 0
చిల్లర వసూళ్ళు మన్నూరు	2	0 0

బద్దేపాటి ఓబులురెడ్డి	10	0 0
చిల్లరవసూళ్ళు	3	0 0

కడప జిల్లా

రాజంపేట తాలూకా

యం. గోపాలరాజు	10	0 0
జి. వెంకట సుబ్బయ్య	5	0 0
మేడా శిద్దారెడ్డి	5	0 0
రాజంపేట వైజ్ఞానికదళం	5	0 0
ఒక సానుభూతిపరుడు	5	0 0
చిల్లర వసూళ్ళు	2	0 0

రాష్ట్రకమిటీ ద్వారా

వెంగా రూప్వరాణి (శ్రీ ఉదయభారతీ విద్యార్థిని)	2	0 0
మొత్తం —	47,945-11-6	

సవరణ

(కిందటి సంచికలో దివి తాలూకా క్రింద శ్రీ కాకర్ల గంగయ్య (పెదముత్తేవి) గారు రూ. 1116-0-0 ఇచ్చారని ప్రకటించాం. ఇది పొరపాటు. చందా ఇచ్చినవారిపేరు లింగం నేని గంగన్నగారు (పెదముత్తేవి).

చెన్నూరులో అనారోగ్యపరిస్థితులు

నెల్లూరుజిల్లాలో గూడూరు తాలూకా గ్రామాలన్నింటిలోకి 5000 జనాభాతో ఉన్న చెన్నూరుపెద్దది. ఈ చెన్నూరు మైకాగనుల పరిశ్రమకు ముఖ్యకేంద్రాల్లోకూడా ఒకటి. దగ్గరలోఉన్న గనులకు అక్కడినుండి వందలకొలదికార్మికులు వెళ్తుంటారు. జీవితావసర వస్తువులకోసం ఇతర ప్రాంతాలనుంచి ప్రతినిత్యం వందలకొలది కార్మికు లక్కడకు వస్తుంటారు.

అయిదు సంవత్సరాలనాడు చెన్నూరు గ్రామంలో పంచాయితీబోర్డు ఏర్పడింది; వీధులు చిమ్మేవారినిపెట్టి గ్రామాన్ని శుభ్రం చేయించసాగారు. కాని బోర్డుప్రెసిడెంటుగారు వీరిని సొంతపనులకు వినియోగించ నారంభించారు. ఈతప్పంతా వీధులు చిమ్మేవారిదే అన్నట్లు, వారిని పనిలోనుంచి తీసివేశారు. నాటినుంచి వీధులు మురికిభోగులు కాసాగాయి. కలరా, మశూచి, తలయూపసాగాయి. ఇంత జరిగినా బోర్డువారు ఏమీ శ్రద్ధ తీసుకోలేదు. ప్రెసిడెంటు తన స్వంత వ్యవహారాలకోసం నెల్లూరులో తిష్టవేశారు. మిగిలిన సభ్యులు - నిద్రపోతున్నారనాలి.

ఈ సంవత్సరంలో ఇప్పటికి నాలుగు సార్లు కలరా చెలరేగింది. సుమారు 35 మంది దాని వాతబడ్డారు. ఈనెల నాలుగవ తేదీనరికి ఒక వారంరోజుల్లో 28 మందికి కలరా తగిలింది. 10 మంది చచ్చిపోయారు.

స్థానిక కామ్రేడ్సు జాఫరీ, రాఘవయ్యలు కలరానివారణకు అహోరాత్రులూ కృషిచేస్తున్నారు. హెల్తు ఇన్‌స్పెక్టరుచేత 1500 లకు పైగా కలరా ఇంజక్షను లిప్పించారు. వీరి కృషిని గ్రామస్తులు గుర్తించారు. ఎక్కడయినా కలరా జాడలు కనబడగానే, పార్టీ ఆఫీసుకు వచ్చి తెలుపుతున్నారు. వెంటనే కామ్రేడ్సు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక కాంగ్రెసువాదికి కలరా తగిలింది. తక్షణమే ఒకకామ్రేడు అతనికి ఉపచారాలు ప్రారంభించారు. అతనికి నయమయింది. అయన కృతజ్ఞతాసూచకంగా తన చేతి గడియారాన్ని బహూకరించారు.

పాపం, ఒక పెద్ద పుగాకువర్తకుడు గత మాసం 26 వ తేదీని తనకుమారునికి ఎంతో వైభవంతో వివాహంచేశారు. కుమారుని అత్తవారింటికి పంపారు. 29 వ తేదీని కలరా తగిలింది. మరునాడు చచ్చిపోయారు. శవాన్ని తీయడానికయినా బంధువులు దగ్గరకురాలేదు. కామ్రేడ్సు, మరొకరి సాయంతో శవాన్ని తీసుకువెళ్ళారు.

ఈ కామ్రేడ్సులో జాఫరీ కుట్టుపనితో కాలంగడుపుకుంటున్నారు. భార్యని, ఇద్దరు పిల్లల్ని పోషించుకోవాలి. రాఘవయ్య చేనేత కార్మికుడు. వీరు తమ జీవనోపాధికి దెబ్బ తగులుతున్నా లెక్కచేయక రాత్రింబవళ్లు కలరానివారణ కార్యక్రమం సాగిస్తున్నారు. కాని ఈకార్యం వీరిద్దరికే సాధ్యమయేది కాదు. గ్రామస్థులందరి సహకారం కావాలి. తోడిదేశాభిమానులు కలిసిరావాలి. పంచాయితీబోర్డును నిద్రమేల్కొల్పాలి. బాధ్యతను గుర్తించిన మరో ప్రెసిడెంటును నియమించాలి. ఆరోగ్యశాఖమీద పూర్తి ఒత్తిడితెచ్చి తగిన వైద్య సదుపాయాలు జరిగేలాచూడాలి.

ఆదర్శప్రాయమైన ★ సంయుక్త యువజనసంఘం

క్రర్నూలు పట్టణంలో, హిందూ ముస్లిం యువకులుకలిసి మూడేళ్ళక్రితం "సంయుక్త యువజన సంఘాన్ని" స్థాపించి, అకుంఠిత దీక్షతో ప్రజాసేవ చేస్తున్నారు.

ఆంధ్రజాతి సర్వతోముఖాభివృద్ధి పొంద టానికి మార్గాలు చూపి అమరజీవులైన మహా పురుషులను సంస్మరించటం ఈసంఘ కార్యక్రమాల్లో ఒక అంశం. ఈసంవత్సరం కొమర్రాజు లక్ష్మణరావుగారి వర్ధంతిని ఎంతో ఉత్తేజకరంగా జరిపారు. రవీంద్రుని స్మారకదినోత్సవ సందర్భంలో ప్రతి పాఠశాలనుండి ఒక్కొక్క ఉపాధ్యాయుడువచ్చి ఉపన్యసించేలా చేసింది ఈ సంఘంవారూ, విద్యార్థులు కలిసి జరిపిన కృషి. ముస్లిం హైస్కూలు హెడ్మాష్టరు అధ్యక్షత వహించారు. అన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులు విద్యార్థులు ఒకే వేదికపై ఇలా కలియడం విజంగా ఎన్నదగిన విషయం.

కర్నూలు మునిసిపాలిటీ హైస్కూలులో కొత్తగా 9 వ నెల జీతం (మామూలుకన్నా ఒక నెల ఎక్కువ జీతం) ప్రవేశపెట్టింది. ఇది అక్రమం. ఫోసీ దీనివల్ల వచ్చే ఎక్కువ ఆదాయంతో ఉపాధ్యాయుల జీతాలు బాకీ పెట్టకుండా చెల్లించడంగాని, బాలుర తరగతులుండే గుడిసెలకు మరామత్తులుగాని, చేస్తున్నారాఅంటే - అదీలేదు. తగినన్ని ఆట స్థలాలుగాని, వాటికి కావలసిన పరికరాలుగాని లేవు. ఈ పరిస్థితుల్లో 9వ నెల జీతం రద్దుచేయాలని స్థానిక విద్యార్థిసంఘం జరిపిన ఆందోళనకు సంయుక్త యువజనసంఘం పూర్తిగా చేయూతనిచ్చింది. ఈ ఆందోళన ఫలితంగా అధికారులు కదిలారు. అదనపు నెల జీతాన్ని వచ్చే సంవత్సరంనుండి రద్దు చేయాలనీ, వెంటనే మరమ్మతులు వగైరా జరిపించాలని జిల్లా కలెక్టరుగారు ఉత్తరువిచ్చారు.

బట్టలకరువు నివారణకు

బట్టల అమ్మకం విషయంలో స్థానిక వర్తకులు, ఉద్యోగుల అక్రమాలను అరికట్టడానికి ఈసంఘం చేసిన కృషి, చూపిన పట్టుదల ప్రశంసాపాత్రము. గత మాసం 10 వ తేదీన రంజాను పండుగ ప్రారంభం అవాదు. ముఖ్యంగా ముస్లింలు బట్టలు దొరక్క పడినపాట్లు చూచారు ఈ సంఘంవారు. రంజాన్ రోజుల్లో బట్టలమ్మించడానికి శక్తికొలది ప్రయత్నించారు. ఇకనా సమస్యపై తీవ్రాందోళన ప్రారంభించారు. 11-8.45 వ జిల్లా కలక్టరువద్దకు వెళ్ళి బట్టల రేషనింగు అమలు జరపాలని, ముందుగా ఒక గరువు విర్ణయించి, అలోగా వర్తకులందరూ తమ వద్ద నున్న సరుకునుఅమ్మి వేయాలని ఉత్తరువు చేయాలనీ కోరారు. లేకపోతే తీవ్రపరిస్థితులు ఏర్పడగలవని హెచ్చరించారు. అనాడే వర్తకసంఘంకూడా కలక్టరును కలుసుకొని, ప్రజలు తమ అంగళ్ళపై దొమ్మీచేయటోతున్నారనీ, తమకు రిజర్వుపోలీసు సహాయం పంపమని కోరారు. ప్రజల్ని అణచి, తమ దొంగవ్యాపారాన్ని యథేచ్ఛగా సాగించడానికి వన్నిన పన్నాగమే ఇది. దీనిని గ్రహించి సంయుక్త యువజనసంఘ సభ్యులు, మరునాడు ఏలాంటి అక్రమాలు జరక్కుండా చూడడానికి అంగళ్ళముందు కావలా ఉండిరి. మధ్యాహ్నవేళకు జిల్లాకలెక్టరు తహసీల్దారు అక్కడకు వచ్చారు. తహసీల్దారు వద్దనుండి పర్మిట్ పొందినవారికిమాత్రమే బట్ట నమ్మవలసిందని కలక్టరుగారు ప్రకటించి వెళ్లారు.

ఈ పర్మిట్లు ఇవ్వడంలో తహసీల్దారు అనవసిన అటలన్నీ అడారు. వర్తకులవద్ద స్టాకు దిక్లరేషన్లు తీసుకోలేదు ఎంత అందోళనచేసినా లక్ష్యం చేయలేదు. ఈలోగా వర్తకులు స్టాకంతటికీ ఏదో ఒక విధంగా బిల్లులు రాసి, కొనడానికి వచ్చినవారికి మొండిచెయ్యి చూపసాగారు.

తహసీల్దారు పర్మిట్లివ్వవలసిన రోజుకి సంఘ వలంటీర్లు, ఈ విషయం అందరికీ తెలియజేశారు. 300 మంది తమ రేషన్ కార్డులతో పర్మిట్లకు తయారయారు. అదిచెప్పి, ఇదిచెప్పి, ఆలస్యంచేసి అనాడు (18ం తేదీ) 92 మందికి మాత్రమే పర్మిట్లిచ్చాడు. 19 20 తేదీలు విజయోత్సవ సెలవుదినాలు. 21 వ తేదీనిపెంకే అవర్మిట్లవని దివ్యాధికారి... వచ్చుచెప్పా మన్నారు. కావి, ఈయన అంతవరకే మిగిలిపోయిన వారికివ్వటుంటా. ఇంకా కొత్తదరఖాస్తులు తీసుకోసాగాడు. దీని వల్ల పర్మిట్లు ఇవ్వడం ఆలస్యం కావడమే కాకుండా, ఈఉద్యోగులవద్ద ప్రజల రేషన్ కార్డులు ఉండిపోవడం, దానిఫలితంగా వారు నానా ఇబ్బందులు పడడం కటస్థించింది. ఇన్ని అవస్థలుపడినా, వర్తకులపై ...గాంటి నిర్బంధము అమలు జరపకపోవడంవల్ల వారు బట్ట లేదంటూనే వచ్చారు. సంయుక్త యువజన సంఘ నాయకులు వి. హనుమంతరావు, జియాదుద్దీన్, ఖాజా హుస్సేన్‌గారలు 26 వ తేదీని కలెక్టరుగారిని కలుసుకొని ఈ అవకతవకలన్నీ వివరించారు. రోజుకు వంద దరఖాస్తులు తీసుకొని, మరుసటిరోజుకు వారందరికీ పర్మిట్లివ్వవలసిందిగా ఉత్తరువులు జారీ చేయబడ్డాయి. ఈపర్మిట్లివ్వడంలో అక్రమాలు జరక్కుండా సంఘ వలంటీర్లు తగు శ్రద్ధ తీసుకున్నారు. కావి, పర్మిట్లివ్వడంతోపాటు వర్తకులపై తగుచర్య తీసుకోవడంలేదు అధికారులు. అందువల్ల ఫలితం ఇంచుమించు శూన్యంగానేఉంది. సంయుక్త యువజన సంఘం ప్రజలందరి సహకారంతో, వర్తకులపై తగుచర్య తీసుకొనేలా చేయగలదనీ, యువజనులందరూ ఏకమై పూనుకుంటే ఎంతగనో ప్రజాసేవ చేయగలరనీ - యీ సంయుక్తయువజనసంఘం చాటుతోంది.

జోహారులు

శ్రీయుతులు కృత్తివెంటి ఆనందరావుగారు కో-ఆపరేటివ్ సూపరువైజరుగా మా తాలూకాలో 4 సం. నుండి పనిచేస్తున్నారు. కో-ఆపరేటివు ఉద్యమానికి పట్టుకొమ్మగా వున్నారు.ప్రజాపుద్యమాలతోసహకారంజేస్తూ యీ ప్రాంతంలోని సొసైటీలను ప్రజోపయోగంగా పనిచేయించారు. మంచిపుత్సాహవంతులు. యిలాంటి ప్రజాసేవకులు 30-8-45 అకస్మాత్తుగా ధమర్వాతవ్యాధికి గురియై 2-9-45న రాత్రి మమ్మువిడచిపోయారు. శ్రీఆనందరావుగారి కుటుంబానికి మా సానుభూతి తెలియచేస్తూ, వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళగలమని ప్రతిజ్ఞచేస్తున్నాము. శ్రీ ఆనందరావుగారికి ఇవే మా జోహారులు.

చంద్ర రామలింగయ్య, B. A. L. L. B
దివితాలూకా రైతుసంఘం.
దేవరకోట లోకల్ కో-ఆప రేటివ్ యూనియన్. } అధ్యక్షుడు

—— మాలెంపాటి సీతారామయ్య, దివితాలూకా కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి.
డా॥ కొల్లి గురుప్రసాదరావు, L. I. M. వల్లపల్లి కో-ఆపరేటివ్ స్టోర్సు అధ్యక్షుడు.

●

బందరు మున్సిపల్‌వర్కర్సు యూనియన్ నిర్మాతలలో ఒకరు. యూనియనుకు గత మూడు సంవత్సరాలనుంచి కోశాధికారిగా ఉంటూవచ్చిన కామ్రేడ్ నిమ్మకాయల ఎల్లయ్య 30.8.45 వ తేదీన అకాలమరణం పొందారు. చనిపోవునాటికి ఇతని వయస్సు 28 సంవత్సరాలు. మున్సిపల్‌వర్కర్సు అందరూ ఎర్రజెండాలతో శవాన్ని వూరేగించారు శ్మశానవాటికి దగ్గర కామ్రేడ్ చేసిన సేవను ప్రశంసిస్తూ ఆయన ఆదర్శాన్ని సాధించటానికి వర్కర్సు ప్రతిజ్ఞచేశారు. ఈకార్మిక యోధుని కుటుంబానికి మా సానుభూతి, ఎల్లయ్యకు ఇవే మా జోహారులు.

బెజవాడ కాలేజీ ప్రిన్సిపాల్ తన బాధ్యతను గుర్తించాలి

యస్. ఆర్. కాలేజీ బెజవాడ పట్టణమునకు సుమారు 2½ మైళ్ళ దూరంలో ఉంది. మొత్తం విద్యార్థులు 230. వీరిలో కొద్దిమందికి మాత్రమే సైకిళ్ళు గలవు. కొందరు క్యారియర్లతో భోజనము తెచ్చుకుంటారు. భోజనాలు చేయడానికి పేరుకు మాత్రం ఒక టిఫిన్‌షెడ్డు కలదు. నానారకాలచెత్త దానిలోనే ఉంటుంది. దీనిలో ఒకేసారి 15 మంది భోజనం చేయాలంటే చోటు చాలదు. మంచినీళ్ళ సప్లయి కూడ లేదు. ఇక మిగిలిన వారంతా మధ్యాహ్నం పూట పస్తుండవలసిందే.

కాలేజీలో కాఫీహోటలు పెట్టింది. పరిశుభ్రమైన టిఫిన్ షెడ్డు వేయించవలసిందిగా కోరుతూ మహజర్లమీద విద్యార్థులంతా సంతకాలుపెట్టి ప్రిన్సిపాలుగారికి దాఖలా చేసి యున్నారు. ప్రిన్సిపాల్‌గారు ఎంతబాధ్యతారహితమైన సమాధానమిచ్చారో చూడండి: "కాలేజీవారు ఏమీ చేయదలచుకోలేదు, మీకు నేనెట్టిసహాకారం ఇవ్వలేను. హోటలు కావాలనుకున్నప్పుడు మీరే ఏర్పాటు చేసికోండి. మీకు ఇప్పుడున్న టిఫిన్‌షెడ్డు సరిపోలేదా? ఇంతకంటె ఎక్కువ శుభ్రత, సౌకర్యాలు కోరేవాళ్లు వెంటనే టి. సి. లు తీసికొని శైలాకాలేజీ (మద్రాసు)కి వెళ్లండి. ఇకనుంచి ఇటువంటి విషయాలు మాట్లాడుటకు వచ్చి నా టైము వృథా చేయవద్దు."

హోటలుపెట్టే ఏర్పాటు మేము చేస్తాం; దానికిగాను కనీసం ఒక చిన్న పాకైనా వేయించండని విద్యార్థులు కోరితే దానిని తిరస్కరించారు.

కాలేజీకి బాధ్యతవహించే ప్రిన్సిపాల్ ఇవ్వవలసిన సమాధానమేనా ఇది? విద్యార్థులకు కావలసిన అవసరమైన ఏర్పాట్లను చేయవలసిన బాధ్యత కాలేజీకి లేదా? సాధ్యమైనంత త్వరలో అత్యవసరమైన పై ఏర్పాట్లను చేయవలసిందిగా ప్రిన్సిపాల్‌గారిని, కాలేజీ అధికారవర్గాన్ని కోరుతున్నారు విద్యార్థులు. ఈ విషయాలలో విద్యార్థులకు పట్టణ ప్రజలు అన్నివిధాల చేయూత నివ్వవలసియుంది.

ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలి

ప్రపంచ యువజనమహాసభ ఆక్టోబరు 31 నుండి నవంబరు 9 వరకు లండనులో జరుగబోవుచున్నది. దానికి అఖిలభారత విద్యార్థిసంఘం తరపున ఇద్దరు ప్రతినిధులు ఆహ్వానింపబడ్డారు. లండను వెళ్లుటకు ప్యాసుపోర్టుకొరకు బొంబాయి ప్రభుత్వమునకు అప్లికేషన్ పెట్టారు. బొంబాయి రాష్ట్రప్రభుత్వము ప్యాసుపోర్టును యివ్వనిరాకరించింది. తమ చేసిన యీ పని కేంద్రప్రభుత్వము యొక్క సలహా మీదనే జరిగినదని తెలిసింది. కావి కారణమేమిటో యింతవరకు తెలియదు.

'ప్రపంచ యువజనకౌన్సిలు', దాని అనుబంధశాఖలు భారతదేశ స్వాతంత్ర్యపోరాటమును బలపరచుచున్నవి. ప్రపంచ యువకులందరూ, "ఒక నూతన ప్రపంచముకొరకు, ఒక వుత్కృష్ట జగత్తుకొరకు కృషిచేయుటకో అడ్డంకులుగానున్న ఫాసిజమును వలసరాజ్య విధానమును, జాతి దురహంకారాన్ని రూపుమాపుటయు - తమ కార్యక్రమములో చేర్చియున్నవి." ఇట్టి మహదాశయములుగల ప్రపంచ యువకమహాసభతో హిందూదేశ విద్యార్థులు సంబంధముపెట్టుకొని, తమ ఆశయాలైన స్వాతంత్ర్యము, శాంతి, అభ్యుదయములకొరకు పాటుబడుట ప్రభుత్వమునకు కంటకముగా ఉన్నది.

ప్రభుత్వపు యీ చర్య సామాన్య పౌరసత్వహక్కులకు భంగకరము. ఇది పూర్తిగ ఖండనార్హము. ప్రభుత్వము తన వైఖరిని మార్చుకొని ప్యాసుపోర్టు యిప్పించేలాచేసి, మాకు అన్నివిధాల తోడ్పడవలసినదిగా నాయకులను, మేధావులను, విద్యార్థిసంస్థలను, పత్రికలను పౌరసత్వ హక్కులకొరకు, భారతదేశ స్వాతంత్ర్యముకొరకు పోరాడే ప్రతి దేశభక్తుని కోరుచున్నాను.

మల్లవరపు రామకృష్ణరావు
కృష్ణాజిల్లా విద్యార్థిసంఘ కార్యదర్శి

ఇంటింట విందులు, గ్రామంలో వేడుకలు

ఆంధ్రరాష్ట్రంలో రైతుదినోత్సవం

●

ప్రపంచ కార్మికవర్గం యేటేటా మే 1వ తేదీని సభలు - ఊరేగింపులు జరుపుకొని, తమ సంఘీభావాన్ని యెలా లోకానికి చాటుతున్నారో, అలాగే మన దేశంలో అఖిల భారత రైతుసంఘంయొక్క ఆదేశానుసారం రైతాంగం ప్రతి యేడు సెప్టెంబరు 1వ తేదీని "రైతుదినోత్సవం" జరపుకోడం మామూలైంది. ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రంలో నిరుడు జరిగిన "సెప్టెంబరు దినోత్సవం" మిగతా రాష్ట్రాలకు ఆదర్శప్రాయమైంది. వందలకొద్దీ గ్రామాల్లో సభలు - ఊరేగింపులు జరిగాయి. అనేక గ్రామాల్లో యిండ్లలికి, తోరణాలుకట్టి, పిండివంటలతో బంధుమిత్రుల్ని సంతోషపరచి - నిజంగా అదొక పండుగరోజుగా చేశారు. ఆంధ్ర రైతాంగంయొక్క సంఘటితశక్తిని ప్రదర్శించారు.

ఎడతెరిపిలేని వర్షంలో..

ఈ యేడు కూడా మనరాష్ట్రం ఈ సాంప్రదాయాన్ని నిలబెట్టింది. "సెప్టెంబరు దినోత్సవం" చాల గ్రామాల్లో జయప్రదంగా జరిగింది. నర్సారావుపేట తాలూకా ఎడ్లపల్లిలో వారంరోజుల నుంచి యెన్నెన్నో ఏర్పాట్లు చేసుకున్నారు రైతాంగం. తీరా సెప్టెంబరు 1 వ తేదీ వచ్చేసరికి రెండురోజుల నుంచి యెడతెరిపి లేకుండా కురుస్తూన్న వర్షం ఆగే సూచనలేమీ కనపడలేదు. ఆశాభంగంతో నిరుత్సాహపడ్డ రైతాంగం, ఎంత వర్షం కురిసినా కార్యక్రమం అమలుజరుగవలసిందేనని నిశ్చయానికి వచ్చారు; "వర్షంవస్తే పండగలు చేసుకోడం మానుకుంటున్నామా?" అని రైతులు ప్రశ్నించుకున్నారు. 8 జతల యెడ్లతో ఒక బండిని కట్టారు. బండిమీద 20 అడుగుల యెత్తుగల ఒక ప్రభను కట్టారు. ఎర్రజండాలతోను, రైతు - కూలీల మధ్య సామరస్యాన్ని తెలిపే వినాదాలతోను, దేశనాయకుల చిత్రపటాలతోను ప్రభ అలంకరించబడింది. ప్రభ బయలుదేరే సమయానికి బాలసంఘ సభ్యులు తాము సొంతంగా కట్టిన మరో ప్రభతోవచ్చి ఊరేగింపులోచేరారు. 200 మందితో ఊరేగింపు ప్రారంభమైంది. "స్టాలినో, నీ ఎర్రసైన్యం........" అంటూ సన్నాయిపాట, డోలు వాయిద్యం ఊరేగింపుకు శోభ చేకూర్చాయి. తరవాత కార్యక్రమం బహిరంగసభ. బి. హెచ్. వెంకట్రామయ్యగారు సభ అధ్యక్షత వహించారు. కామ్రేడ్ సుబ్రహ్మణ్యం "సెప్టెంబరు దినోత్సవ "ప్రాముఖ్యాన్ని గురించి ఉపన్యసిస్తూ, ప్రజా చైతన్యంతోగూడిన నూతన ప్రపంచం ఎలా ఆవిర్భవిస్తోందో, మన భారతదేశం కూడా అందులో ఉన్నతస్థాన మలంకరించగల అవకాశం యెలా కలిగిందో, విశదీకరించారు. అంతటితో కార్యక్రమం పూర్తయింది. రాత్రి యింటింటా అట్లుపోసుకొని, అక్షరాలా దీన్నొక పండుగరోజుగా చేశారు.

అరుణకాంతులు వెదజల్లే ఎర్రజండాలు

గుంటూరుతాలూకా పొన్నెకల్లులో వర్షం వల్ల మరునాడు జరిపారు రైతుదినోత్సవం. సాయంత్రం 3 గంటలయ్యేసరికి 400మంది రైతులు రైతునినాదాలుగల ప్రభతోను, ఎర్రజండాలు అలంకరింపబడిన మరో బాలసంఘం ప్రభతోను, ఊరేగింపు ప్రారంభమయింది. కాంగ్రెసు పతాకాలతోను, ఎర్రజండాలతోను, లీగ్ జండాలు పుచ్చుకొన్న ముస్లిం యువకులతోను, ఊరేగింపు వీధులన్నీ తిరిగింది. అన్ని వీధులలోను ఉదయభానునివలె అరుణకాంతులు వెదజల్లుతూ 200 ఎర్రజండాలు ఆకసవీధుల్లో ఎగురుతున్నాయి. కాని ఊరేగింపు మధ్యలో వర్షం ప్రారంభమై అంతకంతకు యెక్కువకాజొచ్చింది. వీధులవెంబడి నీరు ప్రవహిస్తోంది. కావి, ఊరేగింపు నుంచి ఒక్కరూ చెదరిపోలేదు. ఆ 400 మందీ "రైతుసంఘాలకు జై", "కాంగ్రెసు లీగులు కలవాలి" మొదలైన వినాదాలతో అన్ని వీధులు తిరిగారు. ఊరేగింపు సభాస్థలం చేరుకునేసరికి, ఆ ప్రదేశమంతాబురదనీటితో వుంది. అయినా, 500 మంది రైతులు సభకు హాజరయారు. దామినేని సంగయ్యగారు సభకధ్యక్షత వహించారు. గుర్రం కోటయ్యగారు, కసుకుర్తి రామకోటయ్యగారు, దామినేని యజ్ఞరామయ్యగారు ప్రస్తుత దేశపరిస్థితుల గురించి ఉపన్యసించారు.

ఇంటిటా ముగ్గులు, తోరణాలు

వెంకటగిరి తాలూకా అలిమిలి గ్రామంలో 2-9-45 వ తేదీని ఉదయం ప్రభాతభేరితో "రైతుదినోత్సవం" ప్రారంభమైంది. పెద్ద రైతులు, చిన్న రైతులు, మాలమాదిగ పేటల్లోని నిమ్నజాతుల కూలీలు - అంతా తమ యిండ్లను పరిశుభ్రంగా అలుక్కొని ముగ్గులతోను, పచ్చతోరణాలతోను, అలంకరించుకున్నారు. ఈవిషయంలో కూలీలు రైతులతో పోటీ పడ్డారా! అనిపించింది. అంతేకాదు. రైతులానాడు ప్రతియింట రుచియైన భోజనం, ఉన్నంతలోనే పిండివంటలు - చేసుకున్నారు. కూలీలు పరిఅన్నం, పప్పు వండుకొని ఆనందంగా భుజించారు. రైతుసంఘ కార్యకర్తలు తమ యిండ్లకు పాకళ్లనూ - మంగళ్ళనూ - సేద్యగాళ్ళనూ పిలిచి భోజనాలు పెట్టారు. కొందరు దిన కూలీలను కూడా ఆహ్వానించి సంతోషపెట్టారు. రాత్రి గ్రామమందిరంవద్ద బహిరంగసభ. వేలూరి శేషారెడ్డిగారు అధ్యక్షత వహించారు. స్త్రీ పురుషులు 300 మంది హాజరయారు. ఉపన్యాసాల అనంతరం వలంటీర్లు కోలాటం వేశారు. జయజయ ధ్వానాలతో సభ ముగిసింది.

నెల్లూరుతాలూకా వెంకనపాలెం గ్రామం మామిడి తోరణాలతో అలంకరింపబడింది. యువకులు - బాలబాలికలు ఆటల పోటీలలో పాల్గొని వినోదంగా కాలం గడిపారు. రాత్రి 8 గంటలకు బహిరంగసభ జరిగింది. జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై వెన్నూరు రంగారెడ్డి, భరద్వాజగారలు ఉపన్యసించారు.

నిమ్నజాతి సోదరుల్ని మరువలేదు

బందరుతాలూకా పెందుర్రు గ్రామంలో కూడా చాలా మంది రైతులు యిండ్లలికి ముగ్గులు పెట్టుకున్నారు. 5 సంవత్సరాల పిల్లలు లగాయతు 60 సంవత్సరాల వృద్ధుల వరకు 250 మంది కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు. ప్రక్కనేవున్న బంటుమిల్లిలో బహిరంగసభ జరిగింది. స్థానిక పోలీసులు జరిపే నిరంకుశ చర్యలను ఖండిస్తూ ఉపన్యాసకులు మాట్లాడారు. చిట్టిగూడూరు, రుద్రవరం గ్రామాల్లో (బందరు తాలూకా) ఉపన్యాసకులు నిమ్నజాతి కూలీలు సాంఘికంగాను, ఆర్థికంగాను, పడే పాట్లను వర్ణిస్తూ నిమ్నజాతుల ఫెడరేషన్ కోర్కెలను బలపరిచారు. హరిజన విద్యార్థులకు ప్రత్యేక విద్యాసౌకర్యా లుండాలన్నారు. రాబోయే ఎన్నికలలో వారికి ప్రత్యేకనియోజకవర్గాలుంటేనే న్యాయం కలుగుతుందని విశదపరిచారు.

కైలాసు తాలూకా ములకలపల్లిలోను, నందిగామ తాలూకా చెరువుకొమ్ము పాలెంలోను ఊరేగింపులు, బహిరంగసభలతోబాటు బాలబాలికలకు, యువకులకు ఆటల పోటీలుపెట్టి బహుమతులిచ్చారు. అప్పరావుపేటలో ఎద్దువగ్గముల ప్రదర్శనం జరిపి, బహుమతులు పంచిపెట్టారు.

ఎడ్ల పందెములు

పశ్చిమ గోదావరి జిల్లాలో భీమవరం తాలూకా గ్రామాలు "సెప్టెంబరు దినోత్సవా"న్ని పెద్దయెత్తున జరపడానికిదే ప్రారంభం. వీరవాసరంలో ఉదయం ఊరేగింపు. సాయంత్రం 5 గంటలకు ఎడ్లపందెములు. మహా వైభవంగా జరిగాయి. ఎడ్ల పందెములలో 4 జతలు పాల్గొన్నాయి. 3000 మంది ప్రేక్షకులకు యీ ప్రదర్శనం అమితోత్సాహాన్ని కలుగజేసింది. సాయంత్రం 6 గంటలకు కంచెర్ల శ్రీరామమూర్తిగారి అధ్యక్షత కింద బహిరంగసభ జరిగింది. మంతెన రామరాజుగారు జండా ప్రతిష్ఠాపన చేశారు. బోను నారాయణరావుగారు రైతు సమస్యలపై ఉపన్యసించిరి. గెలిచిన ఎడ్లజతలకు శ్రీ వర్ధిపీడి సూర్యారావుగారు వెండి కప్పులు, కంచుగంటలు బహుమతులుగా పంచిపెట్టారు.

కోలమూరులో యెడతెరిపి లేని వర్షం కురుస్తూండడంవల్ల కార్యక్రమాన్ని 5 వ తేదీకి వాయిదావేశారు. ఆమధ్యాహ్నం 11గంటలకు ఎడ్లపందెములు, సాయంత్రం 4 గంటలకు పశుప్రదర్శనం జరిగాయి. ఆతర్వాత జరిగిన బహిరంగసభకు కూనపరాజు చినవెంకట్రాజుగారు అధ్యక్షత వహించారు. కామ్రేడ్స్ యాళ్ళబండి పోలిసెట్టి, మంతెన రామరాజు ఉపన్యసించారు. హైస్కూలు టీచరు పోదూరి జోగయ్యగారు గెలుపొందిన ఎడ్లజతలకు వెండికప్పులు పంచిపెట్టారు.

ఇలాగే నర్సాపురం తాలూకా పెద కావవరం గ్రామంలో కూడా ఎండ్లపందెములు జరిగాయి. సాయంత్రం జరిగిన బహిరంగ సభకు వేగేసిన ముత్యాలరాజుగారు అధ్యక్షత వహించారు. వాలమర్రు, చిన్నూరు, మొగల్తుర్రు గ్రామాలలో యిండ్లకు తోరణాలు, జండాలు కట్టి, ముగ్గులతో వీధులన్నింటినీ అలంకరించారు. సాయంత్రం బహిరంగ సభలు జరిగాయి.

తూర్పుగోదావరి జిల్లా మండపేటలో రైతులు చాలామంది ఆరోజున పిండివంటలతో భోజనాలు చేశారు. ఊరేగింపు అనంతరం దాదాపు 100 మంది రైతులు - కూలీలు, స్త్రీలు - పురుషులు సహపంక్తిని కూర్చుని భోజనాలుచేశారు. వర్షంకురియడంవల్ల బహిరంగసభ రైతుసంఘ కార్యాలయంలోనే జరుపబడింది. పాలచర్ల పదసరామన్నగారు సభకధ్యక్షత వహించారు. మానెం వస్తెయ్య, వెంకట్రాజు, దత్తాత్రేయ శాస్త్రిగారలు ఉపన్యసించారు.

పై గ్రామాలలోనే గాక "సెప్టెంబరు దినోత్సవం" యీ క్రిందిచోట్ల కూడా జయప్రదంగా జరిగింది (8-9-45 వరకు వచ్చిన రిపోర్టులు)

విశాఖజిల్లా : మునగపాక.

తూ. గోదావరిజిల్లా : మోదుకుర్రు, కాత్రేనిపాడు, నాగులాపల్లి, రామవరం, పామర్లకోట, యేడిద

ప. గోదావరి : పాందువ్వ, కోడుకొల్లు చింతపర్రు

కృష్ణా : గుమ్మడిదుర్రు,కూనవరాజాపర్వ

గుంటూరు : రాజోలు, తాడికొండ, ఉప్పుగుండూరు, పెల్లటూరు, బేతపూడి, పల్లెకోన.

వెల్లూరు : మన్నూరు, అందలపూడి, పెండోడు, అలిమానుపాడు, వేకవాయుకుపేట, పుదూరు, దామలి, తిప్పగుంటపాలెం, విడవలూరు, ఆత్మకూరు.

(4 వ పేజీ తరువాయి)అవర్తకుని పైఏలాంటి చర్య తీసుకోలేదు. ఈవర్తకుడు ఇదివరకు కూడా దొంగవ్యాపారం సాగిస్తూ వచ్చాడు. శిక్షలు పడకుండ తప్పించుకుంటున్నాడు. ఈసారి అధికారులు ఉపేక్షవహిస్తే, వారి విషయం ప్రజలు చాల అనుమానించవలసి వస్తుంది. అధికారులు వెంటనే ఈ దొంగవ్యాపారిని కఠినంగా శిక్షించాలి.

✶

నూలు దొంగవ్యాపారం

చింకలూరిపేటలో ఇది వరకు కొన్ని దొంగమార్కెట్టు కేసులు పట్టుకొని రిపోర్టు చేశారు. కాని అధికారులు వాటిమీద ఏలాంటి చర్య తీసుకోలేదు. ఇదిచూచి దొంగవ్యాపారులు మరింత ధీమాతో తమ వర్తకం సాగిస్తున్నారు. 31-8-45 వ తేదీన బూదాటి బైరాగి, తోట్ల గోపాలకృష్ణయ్యగార్ల మాలకొట్లో దేవరపల్లి అంకమ్మ, నివ్వుక్లపున్నాయు అనేవారు నూలు కొనడానికి వెళ్ళారు. రు. 6-0-6 లకు అమ్మవలసిన నూలును ఒకరికి రు. 8-0-0 లకు, మరొకరికి రు. 10-0-0 లకు అమ్మారుదొంగవర్తకులు. స్థానికకమ్యూనిస్టులు దీనిని తెలుసుకొని, ఆ కొట్టుకు వెళ్ళి ఎక్కువడబ్బును తిరిగి ఇప్పించారు. అక్కడచేరిన 14 మందివద్ద రిపోర్టు తీసుకొని జిల్లా చెక్‌సైయిలు కమీషనరుకి పంపారు.

ఆంధ్ర విశ్వ విద్యాలయాన్ని బెజవాడలో ఏర్పరచాలి

యస్. వి. నరసయ్య

అది 1925-26వ సంవత్సరము. జస్టిస్ పార్టీ మంత్రివర్గంలో ఉన్నరోజులు. స్వరాజ్య పార్టీ వ్యతిరేకపక్షం. స్వరాజ్యపార్టీ నాయకులలో ముఖ్యులు శ్రీ కీర్తిశేషులైన సత్యమూర్తి, కట్టమంచి రామలింగారెడ్డి గారలు. మంత్రివర్గంలోని విద్యాశాఖమంత్రి ఎ. పి. పాత్రో విద్యావిషయములనుగూర్చి, ఆంధ్రుల విద్యను మంత్రివర్గంఎట్లు పర్లక్ష్యపరుచుచున్నదీ బహిరంగపరుస్తూ - కట్టమంచిరామలింగారెడ్డిగారు అసెంబ్లీలో తమ సహజధోరణిని ఉపన్యాస పరంపరలు కురిపించేవారు. రెడ్డిగారి ఆవేశాన్ని చల్లార్చుటకుగాను పాత్రోగారొక ప్లాను వేశారు. అంతవరకు తాము వ్యతిరేకించుచూ వచ్చిన ఆంధ్ర విశ్వవిద్యాలయమును ఏర్పరచుట కంగీకరించారు. రామలింగారెడ్డిగారినే విశ్వవిద్యాలయమునకు ఉపాధ్యక్షునిగా నియమించారు. విశ్వవిద్యాలయం ఎక్కడ పెట్టవలసినదీ రెడ్డిగారికే వదిలారు. రెడ్డిగారు ఆంధ్రదేశమునకు కేంద్రమైన బెజవాడను విశ్వవిద్యాలయ కేంద్రంగా ఎన్నుకున్నారు. 1926 ఏప్రిల్ 26వ ఆంధ్ర విశ్వవిద్యాలయం స్థాపించబడినది.

విశ్వవిద్యాలయాన్ని ఏర్పరచ నిర్ణయించినందుకు ఆంధ్రులందరు పట్టలేని ఆనందం పొందారు. ఆంధ్ర విజ్ఞానాభివృద్ధికి కేంద్రంగా విశ్వ విద్యాలయం నిలవబోతున్నదని కలలు గన్నారు. ఆంధ్రుల ఔన్నత్యమును ప్రపంచమునకు చాటుటకు విశ్వవిద్యాలయం ముఖ్య సాధనం కాగలదని ఉవ్విళ్ళూరారు. కాని ఆ ఆశలన్నీ అడియాసలైపోయినాయి. కొన్ని సంవత్సరములు గడచిన తర్వాత ఆంధ్రాభివృద్ధికి విశ్వవిద్యాలయం ఏమిచేసింది? అని ప్రశ్నించ మొదలిడినారు.

సెనేటులో కీచులాటలు

ఇలా ఏర్పడిన విశ్వవిద్యాలయం బెజవాడలో 2 సంవత్సరములు మాత్రమే ఉంది. ఆంధ్ర విశ్వవిద్యాలయమొచ్చి తమ కేమి లాభంచేసింది? అని ప్రశ్నించ మొదలిడినారు రాయలసీమ ప్రజలు. నూతన కళాశాలలను రాయలసీమలో స్థాపించమని ఆందోళన చేశారు. దీని ఫలితం, రాయలసీమ వాసులను సంతృప్తిపరచుటకు విశ్వవిద్యాలయం అనంతపురం మార్చబడినది. అయినా, రాయలసీమ ప్రజలకు సంతృప్తి కలుగలేదు. కారణం, అచట విశ్వవిద్యాలయంక్రింద కళాశాలలు లేకపోవుట. విశ్వవిద్యాలయం పరీక్షలను నడిపే సంస్థగానే ఉండిపోయింది. విశ్వవిద్యాలయం ఎక్కడ ఉండవలయునని సెనేటులో కీచులాటలు ప్రారంభమయినాయి. సర్కారు, రాయలసీమ విభేదాలు బయలుదేరినాయి. కృష్ణా, గుంటూరువారు బెజవాడలో విశ్వవిద్యాలయం ఉండవలయునని, గోదావరివారు రాజమండ్రిలో ఉండవలయునని, విశాఖవారు వైజాగులో ఉండవలయునని ప్రారంభించారు. రాష్ట్రాభ్యుదయమును దృష్టిలో ఉంచుకొని కేంద్రమును నిర్ణయించవలసిన పెద్దలు సొంత జిల్లాభిమానములతో, మా జిల్లాలో విశ్వవిద్యాలయం ఉండవలయునంటే, మాజిల్లాలో ఉండవలెనని పేచీలు ప్రారంభించారు.

ఇదేకాలంలో, అనంతపురంలో సరియైన విశ్వవిద్యాలయ భవనములు దొరకక పోవుటచే అనేక యిబ్బందులకు లోనుగావలసి వచ్చింది. అనంతపూరు ఆంధ్రరాష్ట్రమునకు కేంద్రం కాదంటూ వాదప్రతివాదాలు బయల్దేరాయి. అందుకుగాను తిరిగి విశ్వవిద్యాలయ కేంద్రాన్ని మార్చ నిశ్చయించారు. సెనేటులో వివిధ జిల్లాల వారు తిరిగి పేచీలు పడ్డారు. జిల్లా వైషమ్యములతో కక్షలు గట్టారు. కొద్దివోట్ల మెజారిటీతో బెజవాడకుమార్చ నిర్ణయించారు. ఈ నిర్ణయం రాయలసీమ వాసుల అనుమానాలకు బీజంగా పరిణమించింది. సెనేటు చేసిన ఈ నిర్ణయమును ఛాన్సెలరయిన మద్రాసు గవర్నరుగూడ అంగీకరించారు. ఆంధ్రులలో ఆంధ్రులు తగవులాడుకొనుట తమకు శ్రేయస్సు గనుక, వెంటనే ప్రభుత్వం అనంతపురంలో సి. డి. కళాశాల నేర్పరచి, దానిని మద్రాసు విశ్వవిద్యాలయమున కనుబంధించింది. రాయలసీమ జిల్లాలను 1934 లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి తొలగించి, మద్రాసు విశ్వవిద్యాలయంలో కలిపారు. అప్పుడు ప్రధానిగా ఉన్న మునిస్వామి నాయుడు గూడ దీనిని బలపర్చారు. తాము మద్రాసు విశ్వవిద్యాలయంలో కలియుటచేతనే కళాశాల వచ్చినదని, యిటు రాయలసీమ సోదరులుభ్రమించారు.

బెజవాడ నుంచి వాల్తేరుకు

ఈ తంత్రము ఇంతతో ఆగలేదు. విశ్వవిద్యాలయం బెజవాడకు మార్చగానే - మరల దానిని వాల్తేరునకని, కొందరు రాజమండ్రికని, గొడవ ప్రారంభించారు. ఈ అదును చూచి, విశ్వవిద్యాలయం వాల్తేరుకు మార్చినచో దాని కవసరమైన స్థలం, కొంత ధనం ఉచితంగా యిస్తానని జయపూరు సంస్థానాధీశుడు ప్రకటించారు. ప్రభుత్వం విశ్వవిద్యాలయానికి తగిన ధన సహాయము ఇవ్వక బాధపడుచున్నందున, ఉపాధ్యక్షుడు రామలింగారెడ్డిగారిని గూడ యీ ప్రతిపాదన కదల్చింది. వాల్తేరుకు విశ్వవిద్యాలయమును మార్చినయెడల జయపూరు మహారాజాగారు ఇచ్చు ధనంతో నూతనకళాశాలలను స్థాపించ వచ్చునని రెడ్డిగారు ఆశించారు. విశ్వవిద్యాలయం తమ జిల్లాలనుండి ఎలాగూపోయింది గదా అని రాయలసీమ సెనేటు సభ్యులు తటస్థంగా ఉన్నారు. తమకు విశ్వవిద్యాలయం ఎలాగురాదుగదా అని గోదావరి వారు వాల్తేరునే బలపర్చారు. కృష్ణా, గుంటూరు వారి బలం మైనారిటీ అయిపోయింది. దీనికి అపుడు ప్రధానమంత్రిగానున్న బొబ్బిలి తన జిల్లాకు విశ్వవిద్యాలయం వచ్చుచున్నది గదా అని, వాల్తేరు ప్రతిపాదనను బలపర్చారు. ఇన్ని అంతర్నాటకములతో తిరిగి బెజవాడ నుండి విశ్వవిద్యాలయం వాల్తేరుకు మార్చబడినది.

పై చరిత్ర రెండు విషయములను స్పష్టం చేస్తుంది.

1. విశ్వవిద్యాలయ కేంద్రాన్ని గురించి ఆంధ్రులు జిల్లా స్వాభిమానాలతో కీచులాడుతుంటారు. రాయలసీమ జిల్లాలు మన నుండి విడిపోయి, మద్రాసు విశ్వవిద్యాలయంలో కలిసినవి.

2. జిల్లా స్వాభిమానములతో రాష్ట్రమునకు కేంద్రమైన బెజవాడలో ఏర్పడవలసిన విశ్వవిద్యాలయం - రాష్ట్రమున కంతకు ఒక చివరనున్న వాల్తేరుకుమార్చబడినది. అందుచే ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆంధ్రుల విద్యావైజ్ఞానిక కేంద్రముగా అభివృద్ధి కాలేకపోయింది.

ఆంధ్ర విద్యార్థుల సంఖ్య వాల్తేరుకంటె మద్రాసులో హెచ్చు

ఆంధ్రులకు విశ్వవిద్యాలయ మేర్పడినా, ఆంధ్ర విశ్వవిద్యాలయం కంటె మద్రాసు విశ్వవిద్యాలయంలోనే ఆంధ్రవిద్యార్థులసంఖ్య హెచ్చుగా ఉంటూవచ్చింది. విశ్వవిద్యాలయం వాల్తేరులో ఉండగా ఈసమస్య మరీ ప్రధానమయింది. విశ్వవిద్యాలయం దూరంగా వాల్తేరులో ఉండుటచే, కృష్ణా, గుంటూరు జిల్లాలవారు గూడ ఉన్నత విద్య నభ్యసించుటకు హెచ్చుమంది మద్రాసుకు వెళ్లుచుండెడివారు. కారణం—వాల్తేరులో అయే ఖర్చులకు మించి మద్రాసులో కావుగనుక; మద్రాసులో-ఆంధ్ర విశ్వవిద్యాలయంలోకన్న హెచ్చు నైపుణ్యత, ప్రావీణ్యత పొందుటకుసావకాశముందిగనుక. ఇక రాయలసీమ విద్యార్థుల సంగతి చెప్పనవసరమేలేదు. విశ్వవిద్యాలయం రాష్ట్రమునకొక చివర ఉండుటచే, అది ప్రజల దృష్టిని ఆకర్షించలేకపోయింది. ఆంధ్ర ప్రజాజీవితంలో ప్రధాన భాగమయి, ఆంధ్రాభ్యుదయమునకు కృషిచేయలేకపోయింది. విశ్వవిద్యాలయంలో క్రొత్తకోర్సులు స్థాపింపబడలేదు. విద్యార్థుల సంఖ్య వాల్తేరులో ఉన్నసంవత్సరములలో ఎప్పుడూ 600 దాటలేదు.

ఆంధ్రుల అదృష్టమో, దురదృష్టమోగాని యుద్ధఫలితంగా విశ్వవిద్యాలయం 1942 లో గుంటూరుకు మార్చబడింది. గుంటూరు ఆంధ్రజిల్లాలకు విద్యాకేంద్రం. వెంటనే విశ్వవిద్యాలయంలో సహజంగా విద్యార్థుల ఒత్తిడి ప్రారంభమయింది. రాయలసీమ జిల్లానుండి అనేకమంది విద్యార్థులు విద్య నభ్యసించుటకు వచ్చినారు. కాని, ఏర్పాట్లు చాలకపోవుటచే, 1943-44 లో సుమారు 1200అప్లికేషన్లు తిరస్కరించబడినట్లు తెలియుచున్నది. విశ్వవిద్యాలయంక్రింద నూతన కళాశాలలు నిర్మించాలని ఆందోళన బయలుదేరింది. దీని ఫలితమే నూతనంగా బాపట్లలో ఏర్పడిన వ్యవసాయ కళాశాల, బందరులోఏర్పడిన లాకళాశాల. విశ్వవిద్యాలయం యీ కాలంలో గూడ ఆంధ్రవిజ్ఞానాభివృద్ధికి చారిత్రక పరిశోధనలు ప్రోత్సహించుటగాని, పారిశ్రామిక కళాశాలల స్థాపనకు కృషి చేయుటగాని, జరుగకపోయినా -రాష్ట్రకేంద్రములో విశ్వవిద్యాలయ ముండటమే అభివృద్ధి సూచనలు కన్పించుచున్నవి.

తిరిగి వాల్తేరుకా?

కాని యింతలోనే విశ్వ విద్యాలయమును తిరిగివాల్తేరుకు మార్చవలయుననెడి వినాదములు బయల్వెడలినవి. ఎంతత్వరలో విశ్వవిద్యాలయమును వాల్తేరునకు మార్చుదమా అని అధికారులు ఆలోచించుచున్నారు. వీరెవరూ ఆంధ్రుల భవిష్యత్తును గూర్చి తీవ్రంగా ఆలోచించినట్లు నేనుఎంచను. నేటివరకూ ఆంధ్రులమైన మనకు విజ్ఞాన వికాసములతో తులతూగే కేంద్రమొక్కటియూలేదు. కారణం-ప్రత్యేకరాష్ట్రం లేకపోవుట. ఆంధ్ర రాజకీయ కేంద్రముగా అభివృద్ధి నొందుచున్న బెజవాడ లాంటి పట్టణం విద్యాకేంద్రంకాదు. విద్యాకేంద్రమొకటి, రాజకీయకేంద్రమొకటి-వేర్వేరుగా నేటి పరిస్థితులలో అభివృద్ధిఅవుట దుస్సాధ్యం.

గుంటూరులో విశ్వవిద్యాలయానికి తగిన భవనములు, సౌకర్యములు నేడు లేవనుట వాస్తవమే. అందుకని ఆంధ్రజాతి ముందు వెనుకలు జూడకుండా, విశ్వవిద్యాలయమును వాల్తేరుకు మార్చవలయుననుట సమంజసంగాదు.

అట్టిచో బెజవాడలోనే భవననిర్మాణం జరగాలి. విశ్వవిద్యాలయం బెజవాడలోనే ఉండాలి. అప్పుడు బెజవాడ ఆంధ్రుల రాజకీయ, వైజ్ఞానిక, కేంద్రంగా నిలవగలదు. ఇంతేగాక, నేటివరకు మన విశ్వవిద్యాలయం నుంచి చీలిపోయిఉన్న రాయలసీమ ఆంధ్రుల విషయం మనమాలోచించాలి. వాల్తేరును విశ్వవిద్యాలయకేంద్రముగా ఉంచుతే, వారిని ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చేరుటకు అంగీకరింపజేయలేము. వాల్తేరు విశ్వవిద్యాలయ కేంద్రంగా ఉన్నంతకాలం అది ఆంధ్రుల విశ్వవిద్యాలయ మనిపించుకొనజాలదు. ఆంధ్రుల ఏకైక విద్యాసంస్థ కాజాలదు.

భవనముల సమస్య

అయితే, విశ్వవిద్యాలయమును బెజవాడలో నిర్మించుట కంగీకరించినచో, నేటి వాల్తేరు భవనములు వృథా యేనా? అను ప్రశ్న రావచ్చు. వాల్తేరులో విమాన, నౌకా కళాశాలల స్థాపనకు అనేక వీలున్నవి. నేటి వైద్య కళాశాలను యింకా అభివృద్ధిపర్చవలసియున్నది. ఈకళాశాలలకు నేటిభవనములన్నియు ఉపయోగ పడగలవు.

బెజవాడ ప్రక్కనున్న సీతానగరంలో విశాలమైన భూములనుకొని, చక్కని భవనములను నిర్మించవచ్చు. అపుడే ఆంధ్ర విశ్వవిద్యాలయంఅన్నిరూపములఅభివృద్ధిఅగును.

విశ్వవిద్యాలయాధికారులు యీ విజ్ఞప్తిని మన్నించని యెడల - వేరువేరు ప్రదేశాల వేరువేరు విశ్వవిద్యాలయాలను స్థాపించ వలసిన అవసరం వస్తుంది. నేటి విశ్వవిద్యాలయం వాల్తేరులోనే ఉంచినచో, అది గోదావరి - విశాఖజిల్లాలకు మాత్రమే సరిపోవును. రాయలసీమ జిల్లాల కొకటి - కృష్ణా, గుంటూరు, నెల్లూరు మండలముల కొకటి క్రొత్తగా ఏర్పరచ వలసివచ్చును. ఇట్టిస్థితిగతులకు బాధ్యులు నేటి విశ్వవిద్యాలయాధికారులే కాగలరు!

కాబట్టి ఆంధ్ర విశ్వవిద్యాలయం రాష్ట్రకేంద్రమైన బెజవాడలో ఉండునట్లు ఆంధ్రప్రజలెల్లరు ఆందోళన చేయాలి.

జంఘాలశాస్త్రి ఉపన్యాసం ★

ఆముదపు నాగరికతకు జై!

అయ్యా,

మీ పత్రికాముఖమున ప్రకటనార్థము సుప్రసిద్ధ దేశనాయకులు, శ్రీ శ్రీ జంఘాలశాస్త్రిగారి ఉత్తేజకరమైన ఉపన్యాసపాఠాన్ని, సభావిశేషాలను పంపుతున్నాను. నేటి క్లిష్టపరిస్థితులలో దేశ భవిష్యత్తుకు, మానవసౌభాగ్యానికి దారిచూపే శ్రీ గారి [illegible] సందేశమును ఆంధ్ర మహాజనులకు అందజేసే మహాభాగ్యము మీపత్రికకు కలిగినందుకు మీ పూర్వపుణ్య సుకృతఫలముగాని వేరుకాదని నా అంతర్వాణి చెబుతూంది. నమ్మితే నమ్మండి, లేకపోతే లేదు. నమ్మి చెడినవారు లేరు; నమ్మక చెడిపోతే [illegible].

భవదీయుడు

మీ విలేఖరి.

“ఆముదపు నాయకులకు జై! జంఘాలశాస్త్రికి జై! ఆముదపు నాగరికతకు జై!” అనే నినాదాలతో సభాస్థలి దద్దరిల్లింది. రెట్టింపు ఉత్సాహంతో, పొంగిపొరలే ఆవేశంతో, జంఘాలశాస్త్రి తిరిగి ఉపన్యాసం అందుకున్నారు “నాయనలారా! మీ రక్తనాళాల్లో పవిత్ర భారతరక్తం ప్రవహిస్తుంటే, మన పాలిటి కల్పవృక్షమైన ఆముదపు చెట్టును మీగృహాంగణములలో, మీహృదయపీఠములలో ప్రతిష్ఠించండి. మనభారతభూమిని ఆముదపు చెట్లతో, నందనోద్యానవనాన్ని మించురీతిని అలంకరించండి. నేటివరకు ప్రపంచములో జరిగిన మారణహోమానికి, హత్యాకాండకు మూలమయిన యంత్రనాగరికతకు చిహ్నం ఎలక్ట్రిసిటీ. పశుబల చిహ్నమైన ఎలక్ట్రిసిటీని నిరసించి, అహింసాచిహ్నమైన ఆముదాన్ని స్వీకరించండి. ప్రపంచ శాంతికి, సౌభాగ్యానికి ఇదే ఏకైకమార్గం. ఆముదపు దీపాల వెలుగులో నూతన ప్రపంచం ప్రకాశించుగాక! ఆముదపు వాహిని మానవహృదయాలలో వెల్లువై ప్రవహించి విజ్ఞాన జ్యోతిని వెలిగించుగాక! (వినుడువినుడు అను కేకలు)

“ఆముదం! అమృతతుల్యమైనఆముదం. నీకు పనికిరాలేదా? శరీరానికి-కాదు భారతజాతికే జీవంపోసిన దివ్యౌషధం - ఆముదం నీకు పనికిరాలేదా? [illegible] బిడ్డ [illegible] నూతన తేజాన్ని ప్రసాదించే ఆముదపు [illegible] అంటే అసహ్యమా? [illegible] సంవత్సరాలనిచూచి సిగ్గుపడే [illegible] కాదా మరి! నాయనలారా! [illegible] కని పెట్టిన ఎలక్ట్రిక్ దీపాల [illegible] మోసపోయి కంటిచూపును [illegible] కొంటున్నారు బంగారు భూమి! [illegible] దేశంలో పెరిగే ఆముదపు [illegible] అందాన్ని అరయలేకున్నారు ప్రియ [illegible] ప్రేక్షకులవంటి లేతపెదవులతో [illegible] రందపు రుచిని [illegible] మీరాస్వాదించిన [illegible] సౌరభాన్ని మరచిపోయారా? [illegible] కాలం ఈ వెర్రివ్యామోహం [illegible] ఈ వాదాన్యం! (సిగ్గు సిగ్గు [illegible]) సోదరా! లే! మేలుకో! [illegible] గీతావాక్యాన్ని స్మరించు. దేశ [illegible] ఆముదంతో రంగరించి పుచ్చుకో. [illegible] అమరత్వాన్ని అందుకొందువుగాక!

“నాయనలారా! ఆముదంలో అంతర్గతమైన ఆర్థికపరిస్థితి అవగాహన చేసుకోండి. మన విశాల భారతదేశంలోని 10 లక్షల గ్రామాలలో - పల్లెపల్లెలో - వాడవాడలో - ఇంటి ఇంటిలో - ఆముదపుచెట్లను పెంచి, స్వయం పోషక విధానాన్ననుసరించి. ఆముదాన్ని గ్రామ పరిశ్రమలద్వారా ఉత్పత్తి చేసివుంటే - భారతదేశం యీపాటికి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సాధించలేకపోయేదా? [illegible] మానేకోసం అమెరికా, రష్యా, [illegible] దేశాలపై ఆధారపడవలసిన దుస్థితి [illegible] కిరసనాయిలు [illegible] అగచాట్లుపడవలసిన అవసరం ఉండేదా? [illegible] మార్కెట్ల కోసం [illegible] యుద్ధాలు అంతమొంది [illegible] సామ్రాజ్య వాదం నాశనమొంది ప్రపంచ [illegible] రష్యాలో వలె [illegible] అహింసాయుతమైన [illegible] ప్రపంచంలో వెలసిగేదే! మనం [illegible] ఇతరులకు దాయడానికి - [illegible] ఇతరులను వెలిగించడానికి పనికివచ్చే ఆముదాన్ని భారతదేశం ఉత్పత్తి చేయగలిగివుండేది. మనరైతులు కావలసిన [illegible] ఆముదపు పిండిని తయారు చేసుకొని భారత భూమిని బంగరు భూమిగా [illegible] చేయగలిగివుండేవారు. భారతదేశము [illegible] బయలుదేరిన ఆముద ప్రవంతి విశ్వ [illegible] ప్రవహించి, మానవ హృదయాల [illegible] రాతిగోడల కరగించి, విశ్వసౌభ్రాతృత్వానికి దారితీసేది.

“నాయనలారా! మీహృదయముయొక్క, మెదడుయొక్క తుప్పును ఆముద ప్రవంతిలో స్నానమాడి వదిలించుకోండి. ఆముదంలోని అంతరార్థాన్ని గ్రహించండి. ఆముదపు చెట్టును ఇంటిలో పెంచడం ప్రతి భారతీయుని పవిత్ర కర్తవ్యం. ఆముదాన్ని అధికంగా ఉత్పత్తి చేయడమంటే భారత స్వాతంత్ర్య పోరాటాన్ని బలపరచడమన్న మాట. ఆర్థిక విప్లవాన్ని నెరవేర్చడమన్న మాట. పవిత్రమైన ఆముదాన్ని విసర్జించి, హింసాయుతమైన విదేశీయ ఎలక్ట్రిక్ నాగరికతను స్థాపించాలని కోరే విదేశీయ నాయకులు దేశద్రోహులు. ప్రభుత్వ ఏజెంట్లు. పంచమాంగదళం [illegible] (నశించాలి. నశించాలి అను కేకలు).

సభలో గందరగోళం బయలుదేరింది - కేకలు చెలరేగాయి. సభాస్థలిలోని ఎలెక్ట్రిక్ లైట్లు ఒక్కసారిఆరిపోయినాయి “గోవిందా!” “గోవిందా!” అని జనం భజన ప్రారంభించారు. కొంతసేపటికి ప్రార్థన ఫలించి, లైట్లు మళ్ళీ వెలిగినాయి. శాస్త్రి ఎక్కడా కనుపించలేదు. ఆతని స్థానంలో ప్రమిదలో ఆముదపు దీపం వెలుగుతోంది. “ఆముదపు దీపాలకు జై! జంఘాలశాస్త్రికి జై!” అను కేకలతో సభ జయప్రదంగా ముగిసింది.

★ “జంఘాలశాస్త్రి” అనేపేరు శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహంగారి “సాక్షి” నుండి గ్రహించబడింది. ఇందుకు వారికికృతజ్ఞులం.

రాజమండ్రి డిటెన్యూల విడుదల

రాజమండ్రి సెంట్రల్ జైలునుండి సెప్టెంబరు 6 వ తేదీని ఎనిమిదిమంది డిటెన్యూలు విడుదలైనారు. వారికి పట్టణకాంగ్రెస్ అసెంబ్లీ, కమ్యూనిష్టుపార్టీ, ట్రేడుయూనియన్ కౌన్సిల్ తరపున ఘనమైన స్వాగతం ఇవ్వబడింది. సెంట్రల్ జైలునుండి బ్యాండు దళంతో ఊరేగిస్తూ విడుదలైన దేశభక్తుల్ని తీసుకువచ్చారు. ఎర్రజెండా ఎగురవేస్తూ బాల సంఘాలు పురమంతా తిరుగుతూ ఈ శుభవార్తను వెల్లడించాయి. సాయంత్రం 6 గం|లకు గోదావరి తీరాన శ్రద్ధానందహాల్‌లో బహిరంగ సభ జరిగింది. శ్రీ సాంకోదేటి సూర్య ప్రకాశరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ క్రొవ్విడి లింగరాజుగారు దేశభక్తుల్ని సభికులకు పరిచయం చేశారు.

స్వాగతాన్ని, సభికుల అభినందనాలను స్వీకరిస్తూ విడుదలైన కామ్రేడ్స్ ఈవిధంగా వారి అభిప్రాయాలు వెలిబుచ్చారు.

కామ్రేడ్ అల్లూరి సత్యనారాయణగారు ఇలా అన్నారు:

“ఎవరి అభిప్రాయాలెలావున్నా, పరస్పరమైన అనురాగం, ప్రేమ, ఒకే లక్ష్యంకోసం కృషి చేస్తున్నామనేనమ్మకం, నన్ను మీమధ్యకు ఆహ్వానించేందుకు పురి కొల్పుతున్నాయి. [illegible] ఆశయాలు చాలా ముందుకు పోయినై. అనేక దేశాలు స్వాతంత్ర్యాన్ని పొందినాయి. మేము ప్రజలన్నంచే నేర్చుకుంటూ ఆసాధనం ద్వారా మీకు సేవచేస్తాము. దేశస్వాతంత్ర్యం కోసం అందరూ ఐక్యమై పాటుబడాలని నా కోరిక”

కామ్రేడ్ వి. రామనాథన్, మధుర:

“ప్రపంచంలో ఎన్నో దేశాలు ఐక్యతద్వారా స్వాతంత్ర్యాన్ని పొందుతూండటం చూశాము. మనం స్వాతంత్ర్యలక్ష్యం చెందకపోవటం మన అనైక్యత వలననే. కమ్యూనిష్టులు, కాంగ్రెసువాదులు ఘర్షణ పడుతున్నారని పత్రికల్లో చదివి నిస్పృహ పొందాము. కాని ఈ స్వాగత సమయాన మీరు సాధించిన ఐక్యతను చూచి నాభ్రమ తొలగిపోతున్నది. దేశంలోని ప్రతిపట్టణమూ మీవలె ఐక్యత సాధించాలి.”

కామ్రేడ్ సర్దార్ చంద్రోత్, కామ్రేడ్ హాల్దా (దక్షిణ రెవరాడిప్లత్తు కాంగ్రెసు కార్యదర్శి) మలయా కార్మికుల్లో పనిచేసి భారతదేశానికి తీసుకురాబడిన కామ్రేడ్ ఆర్.యన్.నాథన్, మెట్టుపాలెం కార్మిక కామ్రేడ్ యం.కె. వెంకటస్వామి, మద్రాసు కుట్రకేసులో శిక్షించబడి జైలునుండి తప్పించుకున్న కామ్రేడ్ డి. ఆర్. సుబ్రహ్మణ్యం, కామ్రేడ్ కాకరాల కామేశ్వరరావు ఈభావాలనే ఉగ్గడించారు.

బహిరంగసభలో ఇంకా డిటెన్యూలుగా వున్న మీనన్, నంబియార్, కె. టి. కున్హిరామన్‌లను ప్రస్తుత పరిస్థితుల్లో జైలులోవుంచరాదని, వారి ఆరోగ్యం పూర్తిగా చెడినందున విడుదల చేయాలని తీర్మానించారు. అలీపురం జైలులో మగ్గుతున్న ఖైదీలను వెంటనే విడుదల చెయ్యాలని తీర్మానించారు.

“మా తెలుగు తల్లికి మల్లెపూదండ” అనే గీతంతో, నినాదాలతో సభ ముగిసింది.

ఈ జి. ఓ. ను రద్దుచేయాలి

ఎలిమెంటరీ పాఠశాలల విషయంలో మద్రాసుప్రభుత్వ విద్యాశాఖ ఈమధ్య ఒక జి.ఒ.ను జారీచేసింది. దానిసారాంశమేమంటే- స్కూళ్లలో మొత్తం విద్యార్థుల్లో మూడవ వంతు బాలికలు లేకపోయినట్లయితే అస్కూలు ఎత్తివేయబడుతుంది. సంఖ్య తక్కువగా ఉంటే, 23-7-45 మొదలు 23-8-45 లోగా పూర్తిచేయాలని గడువుయిచ్చారు. పాఠశాలలు రద్దుకాకుండా చేయాలనే దీక్షతో పాపం, ఎలిమెంటరీ పాఠశాలోపాధ్యాయులు తమ తమ గ్రామాల్లో ప్రతిఇంటికి వెళ్ళి బాలికలను బడులకు పంపమని బోధించారు. కాని ఈ విషయంలో గ్రామస్తుల్లో నాటుకొనిఉన్న పాతభావాలంత తొందరగ పోవు. అందుకు కొంతమార్పు అవసరం. కేవలం జి. ఓ. వల్లనే ఆ మార్పురాదు.

ఈ జి. ఓ. వల్ల వచ్చే ఫలితమేమంటే, బాలికలు తక్కువయ్యారనే మిషతోఉన్న కొత్త విద్యాసౌకర్యాలను నాశనం చేయడమే. విద్యా ప్రచారానికి గొడ్డలిపెట్టు పెట్టడమే. ప్రభుత్వం నిజంగా విద్యాభివృద్ధిని కోరుతున్నట్లయితే, అవలంబించవలసిన పంథా ఇది కాదు. ఉచిత నిర్బంధ విద్యా విధానాన్ని రాష్ట్రమంతటా అమలు జరిపినట్లయితే బాలబాలికల విద్యాభివృద్ధి అమోఘంగా సాగగలదు. కాబట్టి ప్రభుత్వం ఈ జి. ఓ. ను రద్దుచేసి ఎలిమెంటరీ పాఠశాలల్లో ఉచిత నిర్బంధ విద్యావిధానాన్ని అమలు జరిపే మార్గం ఆలోచించాలి.

(8 వ పేజీ తరువాయి) అంటూంటే యెట్లా వచ్చేది?

పెద్దిబుర్ర వేడెక్కింది. తన కొడుకూ, మావగారైనా బయా కూర్చుని తింటం తనకిచ్చే లంచం, ఇవన్నీ గోచరమయ్యాయ్ మేస్త్రీకి.

“హాలేయ్! హాస్పకొంటావా! లేదా! లేదంటావా....” నిననిసా నరిచిపోసాగిందిమేస్త్రీ.

భయంగొలిపే గుడ్లగూబకళ్ళతో మేదిత్తే వోరచూపు చూసే గుమాస్తా హాకవైపున, యింకోవైపున పోష వచ్చేదాకా పాంకోవం యేర్చే చంటిపాప, జ్వరంతో కమ్మమూని తెరవని సెనిమిటీ గోచరించారు చుట్టూ....!

అన్నవుగుడ్డ మరిదిపోయి “సా....యం....త....రం. పెద్దే....”అనిమేస్త్రీ వెనక పరుగెత్తింది లక్ష్మి. ‘సాయంతరం’ అనేమాట నేడిసోగలు విరుస్తోన్న భూదేవి జ్వాలలో లీనమై గూబలవగిలే వడగాలికి తెల్లబోయి చూస్తోన్న వృక్షసంతతి గుండె దూసుకుపోయి, వలయా కారంలోవున్న యెండమావుల్లో నయనించి, మృగతృష్ణలమధ్య నున్న కొండ మిద్దెకు పో....యిం....ది. సాకలచుని రేకుల క్లచి....వలమన్నాయి.

కమ్యూనిస్టుపార్టీల కార్యక్రమము

చైనా పునర్నిర్మాణానికి

చైనా కమ్యూనిస్టుపార్టీ సెంట్రల్ కమిటీ చైనాప్రజల నుద్దేశించి ఆగస్టు 25 వ తేదీని ఈ దిగువ ప్రకటన చేసింది:

సోదరులారా ;

జపాన్ని ప్రతిఘటిస్తూ ఎనిమిదేళ్ళగ మనం యెడతెగని పోరాటం సాగించాం. నేటికి విజయం సాధించాం. దీనితో ప్రపంచ మంతటా ఫాసిజం ఓడింపబడింది. చైనాకు, యావత్తు ప్రపంచానికి, నూతన పునర్నిర్మాణ దశ ప్రారంభమయింది.

ఈదశలో చైనాజాతి నెరవేర్చ వలసిన ముఖ్య కార్యక్రమమేమిటి? జాతీయైక్యతను సాధించాలి: దేశంలో శాంతిని నెలకొల్పాలి: ప్రజాస్వామ్యాన్ని అమలుజరపాలి: ప్రజాసామాన్యం యొక్క జీవితసౌకర్యాలను అభివృద్ధిపరచాలి. చైనా స్వాతంత్ర్యాన్ని సుధ విస్తూ, ఐశ్వర్యాభివృద్ధులతో బలపడాలంటే, ఈ పైవిషయాలు సాధించడం చాలఅవసరం. అప్పుడే బ్రిటన్, అమెరికా, సోవియట్ యూనియన్ మొదలైన మిత్రరాజ్యాలకు చేదోడువాదోడుగా ఉంటూ, ప్రపంచంలో శాంతిని సుస్థిరంచేయడానికిచైనా తోడ్పడగలదు.

సోదరులారా! జపాను ఓడిపోవడంతో ఫాసిజాన్ని, దురాక్రమణ తత్వాన్ని సమూలంగా నాశనంచేయగల అవకాశాలేర్పడ్డాయి. మన దేశాన్ని శాంతి, అభ్యుదయకర పద్ధతుల్లో పునర్నిర్మించుకోగల అవకాశంకూడా లభించింది. జపాన్ని ప్రతిఘటించడంలో ఈ ఎనిమిదేళ్ళపాటు ఏఅచంచల దీక్షనైతే కన బరిచారో, అదీక్షతోనే మన ప్రజలు ఈపునర్నిర్మాణ కార్యక్రమానికూడా పూనుకుంటారని ఆశిస్తున్నాము.

గెరిల్లా పోరాటాలద్వారా విముక్తి చేయబడిన ప్రాంతాల్లోని పదికోట్ల ప్రజలు జపాను సేనల్ని ప్రతిఘటించడంలో నిరుపమానమైన త్యాగనిరతిని ప్రదర్శించారు. ఈవిషయాన్ని చైనా ప్రజలందరితోపాటు, విదేశాలవారు కూడా గుర్తించారు. ఈ పదికోట్లమందిపైని ఇప్పుడు కొత్తబాధ్యత పడుతూంది. ప్రజాస్వామిక సూత్రాల ననుసరించి దేశాన్నిపునర్నిర్మించడంలోకూడ వీరు మార్గదర్శకులు కావలసి ఉంది. భవిష్యత్ చైనాలో శాంతికి, ఐకమత్యానికి వీరుమూలస్తంభంగావుండాలి.

కాని, స్వతంత్ర ఐక్య చైనా నిర్మాణానికి ఆటంకాలు, అవాంతరాలు లేకపోలేదు. జపాను ఫాసిస్టులు తమ దురాలోచనలను ఇంకా పూర్తిగా వదలుకోలేదు. చైనాలో విభేదాలను రెచ్చగొట్టి, జాతీయైక్యత ఏర్పడకుండాజేసి, చివరకు తమ బానిసగా దేశుకోవాలనే చూస్తున్నారు.

కొంతమంది దేశద్రోహులు చైనాలో వారి ఏజంట్లుగా పనిచేస్తున్నారు. వీరిప్పుడు తెర వెనక్కి పోయారు. ఏవేవో బురఖాలు వేసుకుంటున్నారు. దేశంలో అంతర్యుద్ధాన్ని రెచ్చగొట్టి, ప్రజాస్వామికానికి అవకాశంలేకుండా చేయడానికి ఈ వీరులు కుట్రలు సాగిస్తారు. ఇలాంటివారిని కూర్చోపెట్టడానికి యింత రవకు ఎలాంటివర్యతీసుకోలేదు; పైగా వీరికి కావలసినంత ప్రోత్సాహంకూడా లభిస్తూంది. వీరు మరింత ధీమాతో ప్రవర్తింప నారంభించారు. ఈ పరిస్థితుల్లో వీరివల్ల కలిగే ప్రమాదం ఇంకా హెచ్చుకాగలదు.

ఈ ప్రమాదాన్నరికట్టి, శత్రువు తలపెట్టే కుతంత్రాలను భగ్నం జేయడానికి కమ్యూనిస్టుపార్టీ నిశ్చయించుకుంది.

ప్రభుత్వం యీ దిగువ కార్యక్రమాన్ని వెంటనే కొనసాగించాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతూంది.

1. గెరిల్లా పోరాటాలద్వారా విముక్తి పొందిన ప్రదేశాల్లో ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. జపాన్ని ప్రతిఘటించడమే ముఖ్యకర్తవ్యంగా గల సైన్యాలు నిర్మింపబడ్డాయి. ఈ ప్రభుత్వాలను, ఈ సైన్యాలను చైనా ప్రభుత్వం గుర్తించాలి. ప్రస్తుతం, ప్రభుత్వ సైన్యాలు ఈ ప్రాంతాలను చుట్టుముట్టి వాటిపై దౌర్జన్యం సాగిస్తున్నాయి. ఈ సేనల్ని వెంటనే వెనుకకు మరలించాలి.

2. కమ్యూనిస్టు సేనలు, దక్షిణ చైనాలోని గెరిల్లాసేన. విజయాలు సాధించిన ప్రదేశాలను ప్రత్యేకించి, అక్కడి జపాను సేనల శరణురాయబారాన్ని అందుకునేపనిని వాటికే విడిచిపెట్టాలి. జపానుపై చర్యతీసికోవడంలో వీటికి కూడా తగినపాత్ర నివ్వాలి.

3. దేశద్రోహులను కఠినంగా శిక్షించాలి; జపానువారికింద పనిచేసిన చైనా సేనల్ని రద్దుచేయాలి.

4. చైనా సేనల్ని పునర్నిర్మించడంలో న్యాయమైన పద్ధతి నవలంబించాలి. కాందిశీకులకు తగినసదుపాయాలుచేయాలి. పన్నుల భారాన్ని తగ్గించి, ప్రజల ఇబ్బందుల్ని తొలగించాలి.

5. అన్నిపార్టీలను చట్టసమ్మతం చేయాలి. ప్రజల వాక్స్వాతంత్ర్య ప్రచురణ స్వాతంత్ర్యాల నరికట్టే చట్టాల నన్నిటిని రద్దు చేయాలి. సి. ఐ. డి. రాజకీయశాఖను రద్దు చేయాలి. దేశభక్తులైన రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి.

6 యుద్ధం ముగియడంతో తలచూపిన ముఖ్యసమస్యలన్నిటిని చర్చించడానికి అన్ని పార్టీల, గ్రూపుల, ప్రతినిధుల, నాన్‌పార్టీ ప్రముఖుల కూడిఉన్న సమావేశాన్ని తక్షణమే ఏర్పరచాలి. ప్రజాస్వామ్య పద్ధతులపై పరిపాలనా విధానాన్ని కొనసాగించే కార్యక్రమాన్ని ఈసమావేశంలో నిర్ణయించాలి. ప్రజాస్వామిక సంయుక్త ప్రభుత్వాన్ని నెలకొల్పాలి. ఏలాంటి నిర్బంధాలు లేని, సర్వజనీన ఓటింగుద్వారా జాతీయ శాసనసభను ఎన్నుకోవాలి.

నేడు దేశాన్నెదుర్కొంటున్న ముఖ్య సమస్యలను వెంటనే పరిష్కరించడానికి, జాతీయైక్య సంఘటనను సాధించి తద్వారా సన్‌యెట్‌సెన్ యొక్క మూడు ప్రజాస్వామికసూత్రాలను అమలు జరపడానికి కమ్యూనిస్టుపార్టీ కొమింటాంగుపార్టీతోను, ఇతర రాజకీయపార్టీలు, గ్రూపులతోను ఒడంబడిక కుదుర్చుకోడానికి సంసిద్ధంగా ఉంది.

ఒకవైపు చైనాలో కొమింటాంగు-కమ్యూనిస్టు (చెంగ్-కై-షేక్, మావొ సియాంగ్) సంభాషణలు సాగుతున్నాయి. మరోవైపు జపానులో నూతన యుగారంభంకానుంది. ఈ రెండు దేశాల కమ్యూనిస్టుపార్టీలు తమతమ దేశాల పునర్నిర్మాణానికి సూచించిన కార్యక్రమాలను 'పీపుల్సువార్' ప్రచురించింది. ఇవి గమనించదగినవి.

జపానుపునర్నిర్మాణానికి

జపానులోప్రజాస్వామ్యం స్థాపించాలంటే అవలంబించ వలసిన పథ జపానుకమ్యూనిస్టు నాయకుడుసును ము ఓకానో(ఇప్పుడు యెనాన్‌లోఉంటున్నాడు.) లోగడ సూచించాడు. దీనిని 22-8-45వ తేదీ 'ప్రజాశక్తి'లో ప్రకటించాం. ఇప్పుడు జపాను ఓడిపోయింది. నిర్దిష్టమైన పునర్నిర్మాణ కార్యక్రమాన్ని అమలు జరపవలసిన సమయం వచ్చింది. ఈ కార్యక్రమాన్ని సూచిస్తూ, ఓకానో ఆగస్టు 25 వ తేదీని యెనాన్‌నుంచి ఈదిగువ ప్రకటన చేశాడు:

బేషరతుగా మేం లొంగిపోతామనీ, పాట్సుడం నిర్ణయాలు తమ కంగీకారమేననీ జపాను మిలిటరీపాలకవర్గం, వెల్లడించింది. ఇంత మాత్రంచేత వాళ్ళబలం పూర్తిగా అంతరించిందని భ్రమ పడకూడదు. 'శాంతి', 'ప్రజాస్వామ్యము' అనే పదజాలాన్ని ఉపయోగిస్తూ మిత్రరాజ్యాలను మంచిచేసుకొని, తమకష్టే నష్టం రాకుండా తప్పించుకోవాలని చూస్తున్నారువీరు. ఈ విధంగా తమ బలాన్ని కాపాడుకొని చివరకు పాట్సుడం షరతులను భంగపరచి, జపానులో ప్రజాస్వామ్య స్థాపనను అరికట్టాలని వీరి తంత్రము.

జపాను యొక్క భవిష్యత్తు నిర్ణయం కానున్న రోజులివి. దురాక్రమణతత్వానికి ఆటపట్టయిన వెనుకటి జపానుగానే ఉండడమా? లేక శాంతి, ప్రజాస్వామ్యాలకు పట్టుగొమ్మగ అభివృద్ధి పొందడమా? నిరంకుశ వర్గాల చేతిలో కీలుబొమ్మగ పడిఉండడమా - లేక ప్రజా ప్రతినిధుల (జపాను జనాభాలో నూరింట 95 వంతులు కార్మికులు) పరిపాలన క్రింద సర్వతోముఖాభివృద్ధి పొందడమా? ఏదో ఒకటి తేల్చుకోవలసిన సమయమిది.

ప్రపంచ ప్రజలు కోరుచున్నది ఈ రెండవ వ్యవస్థ. కాని, అది సులభసాధ్యం కాదు. జపాను ప్రజాసామాన్యంపైని, వారి సంఘటితశక్తి పైని ఆధారపడితేనే అది సాధ్యం. జపానులోఉన్న ప్రజాస్వామిక శక్తులన్నీ సంఘటితమై, మిలిటరీపాలకవర్గాలను ఎదుర్కొనుటవల్లనే, జపాను ప్రజలశక్తి పెంపొందగలదు. జపానుఅభివృద్ధిపొందడమో, అధోగతి పాలవడమో దీనిపైనే ఆధారపడి వుంది. ఈ పవిత్ర బాధ్యతను మనసులో పెట్టుకొని జపానులోని ప్రజాస్వామిక శక్తులన్నీ ఏకం కావడానికి జపాను కమ్యూనిస్టుపార్టీ ఈ దిగువ కార్యక్రమం సూచిస్తూంది.

1. యుద్ధ ప్రతికూల, మిలిటరీవర్గ వ్యతిరేక పక్షాలన్నీ సంఘటిత సంస్థగా ఏర్పడి, తాత్కాలిక ప్రభుత్వాన్ని నెలకొల్పాలి.

2. పాట్సుడం షరతులను తుచ తప్పకుండా అమలుజరపాలి.

3. యుద్ధ నేరస్థులను కఠినంగా శిక్షించాలి. వారి ఆస్తిపాస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. ప్రజాస్వామ్య వ్యతిరేకపక్షాలను, సంస్థలను రద్దుచేయాలి. యుద్ధాన్ని, మిలిటరీ వర్గాలను, బలపరచినవారి కెవ్వరికీ బాధ్యతగల పదవులను ఇవ్వకూడదని నిషేధించాలి.

4. అభివృద్ధి నిరోధక శాసనాలనన్నిటినీ రద్దుపరచాలి. రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి. వాక్స్వాతంత్ర్యాలను అమలు పరచాలి.

5. ప్రజాస్వామిక సూత్రాల ననుసరించి ఏర్పరచబడిన పార్లమెంటుకు పరిపాలనాధికారాన్ని వప్పగించాలి.

6. జమీందారీతత్వ ప్రచారాన్ని రూపుమాపాలి. విద్యావిధానంపై జమీందారీ, మిలిటరీ తత్వాల పలుకుబడిని తొలగించాలి. ప్రజాస్వామిక భావాలతో విద్యావిధానాన్ని పూరించాలి.

7. భూమిని, బ్యాంకులను, ఇతరప్రధాన పరిశ్రమలను ప్రభుత్వపరం చేయాలి. పెద్ద పెట్టుబడిదారులను ప్రభుత్వ అజమాయిషీ క్రింద నుంచాలి.

8 శ్రమజీవుల జీవిత సౌకర్యాలను అభివృద్ధి చేయాలి. యుద్ధంవల్ల నష్టపడినవారికి, నిరుద్యోగులకు తగిన సహాయాన్ని, సదుపాయాలను చేయాలి.

దీనికిముందు ఆగస్టు 11 వ తేదీని ఓకానో ఒక ప్రకటన చేశాడు. అందులో పాట్సుడం ప్రకటనను అభినందించాడు. "ఈ యుద్ధానికి బాధ్యత జపాను చక్రవర్తిమీద కూడా ఉంది. దాని నుంచతను తప్పించుకోలేడు. జపాను చక్రవర్తి ఉండడమా, ఉండకపోవడమా అన్నవిషయాన్ని జపాను ప్రజాసామాన్యం యొక్క నిర్ణయానికే విడిచిపెట్టాలి. ఎందువల్లనంటే-జపాను ప్రజల దృష్టిలో చక్రవర్తికి గొప్పమత ప్రాధాన్యత ఉంది. అతను దైవస్వరూపుడుగా చిత్రించ బడ్డాడు.

"కాని, చక్రవర్తి ఉండాలని జపాను ప్రజలు నిర్ణయించినట్లయితే, అతను నామమాత్రంగానే ఉండాలి. ఇదివరకువలె అతనికి నిరంకుశాధికారాలేమీ ఉండకూడదు"-అని ఓకానో ఆగస్టు 11 వ తేదీ ప్రకటనలో తెలిపాడు.

... Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet, Bezwada

END OF ISSUE